కర్నూలు | నంద్యాల
వార్త
18 ఏప్రిల్, 2025 శుక్రవారం పేజీలు 4

# రైతుల అభివృద్దే ప్రభుత్వ ధ్యేయం:ఎమ్మెల్యే

**- జొన్నల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే గిత్తా జయసూర్య**



**పాములపాడు (రూరల్), ఏప్రిల్ 17, ప్రభాతవార్త:**
రైతుల అభివృద్ధే ప్రభుత్వధ్యేయమని నందికోట్కూరు ఎమ్మెల్యే గిత్తా జయసూర్య అన్నారు. గురువారం పాములపాడు ఎంపీడిఓ కార్యాలయం నందు జొన్న కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే జయసూర్య ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు అన్నివిధాలుగా అండగా ఉంటుందన్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తుందన్నారు. జొన్నలు క్వింటాకు రూ.3371ల జొన్నలను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. రైతుల నుండి జొన్నలు కొనుగోలు చేసిన 48 గంటల్లో రైతుల ఖాతాలోకి అమౌంట్‌ను జమచేయడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ సరోజి వర్జినియా, మార్క్‌ఫెడ్ ఎండి రాజు, సర్పంచ్ మేకల భాగ్యమ్మ, టిడిపి నాయకులు హరినాధ్‌రెడ్డి, బి వెంకటేశ్వర్‌రావు, గోవిందు, లక్ష్మికాంతరెడ్డి, రాముచౌదరి, నబి రసూల్, వివిధశాఖల అధికారులు, వివిధ గ్రామాల టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## టిటిడి గో మరణాలపై అసత్య ప్రచారం ఆపు భూమన..

**- జిల్లా టిడిపి అధ్యక్షుడు పి తిక్కారెడ్డి**

**కర్నూలు హాస్పిటల్, ఏప్రిల్ 17, ప్రభాతవార్త:**
తిరుమల తిరుపతి దేవస్థానం గో మరణాలపై మాజీ టిటిడి చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి అసత్య ప్రచారాలు చేస్తున్నారని వైయస్ జగన్ ప్రొద్భలంతో మత విద్వేషాలు రెచ్చగొట్టెందుకు కుట్రలు పూనుకుంటున్నారని భూమన కరుణాకర్‌రెడ్డి చేస్తున అసత్య ప్రచారం మానుకోవాలని టిడిపి జిల్లా అధ్యక్షులు పి తిక్కారెడ్డి తీవ్రంగా హెచ్చరించారు. గురువారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా ఉన్న కోట్లాది మంది ప్రజల మనోభావాలను దెబ్బతీసేలా తప్పుడు ప్రచారం చేస్తున్నారని అరోపించారు. గోశాలలో 100 అవులు చనిపోయి నట్లు కరుణాకర్‌రెడ్డి చేసిన అరోపణలు పూర్తి అవాస్తవమని గోశాల అవులు వృద్దాప్యం, డెలవరి సమయంలోను వ్యాధులతో నెలకు సగటున 10 అవుల వరకు మృత్యువాత పడుతుంటా యన్నారు. భూమన కరుణాకర్‌రెడ్డి నాస్తికుడు తాను నాస్తికుడనని స్వయంగా ప్రకటించుకున్నది వాస్తవం కాదా? కోవిడ్ సమయంలో ప్రసాదాలను కూడ దారి మళ్లించి అపచారానికి పాల్పడిన వారు కరుణాకర్‌రెడ్డి. చైర మ్‌న్‌గా పనిచేసిన సమయంలో ప్లాస్మా, టివిల కుంభకోణం, తాళిబొట్ల కుంభకోణం, టిక్కెట్లు అమ్ముకోవడం, డాలర్లు మాయం చేయడం వంటి దుశ్చర్యలకు పాల్పడింది కరుణాకర్‌రెడ్డే. కరుణాకర్‌రెడ్డి కుమార్తె నిహారెడ్డి వివాహం క్రైస్తవ మతాచారాల ప్రకారం చేసింది వాస్తవం కాదా అన్నారు. టిటిడి ప్రతిష్టకు భంగం కలిగించేలా అరోపణలు చేస్తున్నందుకు చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు పోలీస్ వారు పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు.



# పారిశుద్ధ్య తొలగింపునకు ప్రత్యేక చర్యలు : జిల్లా కలెక్టరు

**- జిల్లా కలెక్టరు రాజకుమారి గణియా**

**నంద్యాల, ఏప్రిల్ 17, ప్రభాతవార్త ప్రతినిధి:**
స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్రలో భాగంగా గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో చెత్తాచెదారం తొలగింపునకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని జిల్లాకలెక్టరు జి.రాజకుమారి రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి నివేదించారు. గురువారం విజయవాడ ఏపి సచివాలయంలోని సిఎస్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి ఉచిత ఇసుకసరఫరా, సోలార్ ప్రాజెక్టులకు భూసేకరణ, సమ్మర్‌స్టోరేజి ట్యాంకుల ఫిల్లింగ్ యాక్షన్‌ప్లాన్, త్రాగునీటిసరఫరా, సానుకూల ప్రజా అవగాహన, ఎంఎస్‌ఎంఈల సర్వే, నియోజకవర్గాలలో ఎంఎస్‌ఎమ్‌ఈ పార్కుల ఏర్పాటు, స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లు, ఎస్‌పిలతో రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ వీడియోకాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించి తీసుకోవలసిన చర్యలపై దిశా



నిర్దేశం చేశారు. కలెక్టరేట్ నుంచి ఈ వీడియోకాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టరు రాజకుమారి, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు రాజకుమారి మాట్లాడుతూ స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్రలో భాగంగా గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో చెత్తచెదారం తొలగించుటకు ప్రత్యేక చర్యలు తీసుకున్నామని సిఎస్‌కు నివేదించారు. గ్రామీణ, మున్సిపల్ పట్టణ ప్రాంతాల్లో చెత్తచెదారం తొలగింపునకు ప్రత్యేక డ్రైవ్ చేపడుతున్నామన్నారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలతో పాటు ఇంటింటికి వెళ్లి తడిచెత్త, పొడిచెత్త వేరు చేసి చెత్త సంపదకేంద్రాలకు తరలిస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. అర్బన్ ప్రాంతాల్లో చెత్త సేకరణ పొగయ్యే ప్రదేశాలను గుర్తించి చెత్తాచెదారం తొలగింపునకు ప్రత్యేక చర్యలు తీసకున్నట్లు సిఎస్‌కు వివరించారు. విసి అనంతరం అధికారులతో కలెక్టరు మాట్లాడుతూ జిల్లాలో ఈనెల 19న మూడవశనివారం స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలను పటిష్టంగా నిర్వహించాలన్నారు. ఈ మాసంలో ఎలక్ట్రానిక్ వ్యర్థాల రీసైక్లింగ్ అంశంతో పారిశుద్ధ్యకార్యక్రమాలను నిర్వహించాలని ప్రభుత్వం సూచించిందని చెప్పారు. జిల్లా అంతా పరిశుభ్రత కార్యక్రమాలను పటిష్టంగా నిర్వహించాలని, తడి, పొడి చెత్తలపై ప్రజల్లో అవగాహన పెంచాలని సూచించారు. ఈ వేస్ట్ ఎక్కువగా పట్టణ ప్రాంతాల్లో ఉంటుందని దాని పునర్వినియోగంపై ప్రజల్లో అవగాహన, చైతన్య కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. వేసవిలో జిల్లాలో ఎక్కడ త్రాగునీటి ఎద్దడి తలెత్తకుండ అధికారులు ముందస్తుగా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇందుకు తగిన కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకుని ఆ మేరకు చర్యలు తీసుకోవాలని సూచించారు. వేసవిలో సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులను వనరుల ద్వారా పూర్తిగా నింపుకోవాలని సూచించారు. నీటి రవాణా అవసరమైన ప్రాంతాలలో ఏదైనా సమస్య వస్తే వెంటనే స్పందించి పరిష్కార చర్యలు తీసుకోవాలన్నారు. పశువులకు నీటితొట్టెల నిర్మాణాలను త్వరగా పూర్తిచేయాలని తెలియజేశారు. అంతకు ముందు రాష్ట్రప్రభుత్వ ప్రదాన కార్యదర్శి విజయానంద్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడ తాగునీటికి ఇబ్బందిలేకుండ అవసరమైన వేసవి కార్యాచరణ ప్రణాళికను పటిష్టంగా అమలుచేయాలని స్పష్టం చేశారు.

## నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు



**కొత్తపల్లె, ఏప్రిల్ 17, ప్రభాతవార్త:**
ప్రభుత్వ నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని కొత్తపల్లి ఎస్‌ఐ జయశేఖర్ అన్నారు. కొత్తపల్లి మండలంలోని జానాల గూడెంకు చెందిన కొంతమంది శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణంలో సర్వం కోల్పోయి వేరే గ్రామాల్లో స్థిరపడ్డారు. అయితే కొంతమంది అక్కడే ఉండి జీవనం కొనసాగిస్తున్నారు. ఆ సమయంలో గ్రామాలు వదిలిన స్థానికేతరులకి నేటికి నివాసం ఉన్నా జానాలగూడెం వాసుల మధ్య పొలాల సాగు విషయంలో వివాదం చోటుచేసుకోవడంతో ప్రభుత్వం 145 సెక్షన్ విధించింది. అయితే వారు తిరిగి గురువారం వారి సొంత గ్రామం అయిన జానాలగూడెంలోనే తమక స్థలాలు, పొలాలు కావాలని ఆగ్రామానికి చేరుకొని గురువారం నిరసన తెలిపారు. ఆ విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడికి చేరుకొని సమస్యను సామరస్యంగా పరిష్కరించుకోవాలని సూచించారు.

## కందుకూరి పురస్కార గ్రహీతలను సత్కరించిన మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్

**కర్నూలు విద్య, ఏప్రిల్ 17, ప్రభాతవార్త:**
విజయవాడలో కందుకూరి విశిష్ట పుష్కారం అందుకున్న ఐదు మంది కళాకారులను మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ సత్కరించి అభినందించారు. గురువారం తన కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత ఉగాది పురస్కారాలు, కందుకూరి పురస్కారాలు టీజీవి కళాక్షేత్రానికి లభించడం సంతోషం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఐదు కందుకూరి విశిష్ట పురస్కారాలు టీజీవి



కళాక్షేత్రానికి రావడం విశేం అన్నారు. అవార్డులు సాధించడానికి తగిన ప్రోత్సాహం కళాక్షేత్రం ఇస్తుందన్నారు. కార్య క్రమంలో టీజీవి కళాక్షేత్రం అద్యక్షులు పత్తి ఓబులయ్య, కార్యదర్శి మహాబూబ్ మియా, కెవి రమణ, టి రాజా రత్నం తదితరులు పాల్గొన్నారు. పురస్కార గ్రహీతలు గాండ్ల లక్ష్మన్న, జివి శ్రీనివాసరెడ్డి, ఎర్రమ పాండురంగయ్య, ఎమ్మార్ రాధిక వనారస మంజులను ఆయన అభినందించి చంద్రబాబు జన్మదిన వేడుకల్లో వారికి విశేష సత్కారం చేస్తామన్నారు.

## ప్రతిభకు పేదరికం అడ్డుకాదు

**ఆదోని అర్బన్,ఏప్రిల్ 17, ప్రభాతవార్త**
ప్రతిభకు పేదరికం అడ్డుకాదని ఎమ్మిగనూరు ప్రభుత్వ జూనియర్ కాలేజీలో చదువుతున్న మాల రాఘవేంద్ర నిరూపించాడు. ఆదోని మండలంలోని నాగనాథనహళ్లి గ్రామానికి చెందిన మాల రాఘవేంద్ర సిపిఅండ్ఎ (క్రాప్ ప్రొడక్షన్ అండ్ మేనేజ్‌మెంట్) ఒకేషనల్ కోర్సు లో 1000/958మార్కులు సాధించి స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించాడు. ఈ సందర్భంగా విద్యార్థి మాల రాఘవేంద్రను రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ప్రత్యేకంగా అభినందించారు.



## సప్త సూక్తులు..పాప విమోచనానికి.. విముక్తులు..!

- సిలువలో మరణం..మానవాళికి క్రీస్తు రక్షణ మార్గం..
- క్రీస్తు సప్త సూక్తుల ధ్యానం...
- నేడు గుడ్‌ఫ్రైడే..




**కోసిగి, ఏప్రిల్ 17, ప్రభాతవార్త**
మానవులు చేసిన పాపములను పరిహరించేందుకు ఆ దేవుడు తన రక్తాన్ని చిందించి మరణించిన రోజునే ప్రపంచంలో అధిక సంఖ్యాకులైన క్రైస్తవులు గుడ్‌ఫ్రైడేగా పవిత్రంగా ఆచరిస్తారు. "క్రీస్తు సిలువ మరణం..మానవాళి రక్షణకు సోపానం" అని నమ్మే ఈ రోజు శుభ శుక్రవారం. ఆయన మరణ విధానాన్ని ఈ రోజు తలపోసుకున్నప్పుడు అనేక క్రైస్తవ హృదయాలు ద్రవిస్తాయి. ఆయన సిలువపై పలికిన సప్త సూక్తులను జ్ఞా వ కానికి తె చ్చు కున్న ప్పు డు మధురమైన భావాలు విరభూస్తాయి. అసలు శుభ శుక్రవారానికి ముందు క్రైస్తవులు 40రోజులు పాటు లెంట్ కాలం(ఉపవాసదినాలు) పాటిస్తారు. అంటే ఈ రోజుల్లో నిష్టతో ఉండి ఉదయం నుండి మధ్యాహ్నం 3గంటల వరకు ఉపవాసంతో సిలువ శ్రమలను గురించి ప్రార్ధనలు జరుపుకుంటారు. నిజంగా ఈ కాలం క్రైస్తవులకు తపస్సు కాలం. ఈ 40 రోజుల పరిశుద్దకాలంలో క్రీస్తు సిలువ శ్రమలను తమ మనస్సులలో ధ్యానించుకుంటూ ప్రతివిధమైన పాపాన్ని త్యజిస్తారు. కొందరు విలువైన వస్త్రాలు ధరించరు. కొంతమంది స్త్రీలు ఈ 40రోజులలో పూలు కూడా పెట్టుకోరు. ఈ 40రోజుల అనంతరం చివరి శుక్రవారమే గుడ్‌ఫ్రైడే. ఈ రోజున ప్రపంచంలోని ప్రతి క్రైస్తవుడు క్రీస్తు సిలువపై పలికిన ఏడు మాటలను ధ్యానించుకుంటారు. వీటిని ఒసారి బైబిల్ పరంగా పరిశీలిస్తే...
మిట్ట మధ్యాహ్నం ఎర్రటి ఎండలో యేసుక్రీస్తు సిలువపై వ్రేలాడుతున్నప్పుడు, తగిలిన గాయాలు రక్తమై ప్రవహిస్తున్నాయి. తల మీద



పెట్టబడిన ముళ్లకిరీటం గుచ్చుకోవడంతో తలచుట్టూ, తలపైన గాయాలు కలిగి ఆయన రక్తం ప్రవహిస్తోంది. ప్రక్కలో ఈటే గుచ్చి, మృధువైన ముఖాన ఉమ్మి వేశారు. తాగేందుకు చేదు చిరకనిచ్చారు. ఇంతగా యేసును అధికారులు హింసిస్తున్నా క్రీస్తు మాత్రం వాటన్నింటిని ఓర్చుకుంటూ నోరు తెరచి మొదటిసారిగా "తండ్రీ! వీరేమి చేయుచున్నారో వీరెరుగరు గనుక వీరిని క్షమించు"మని" వేడుకొనెను. (లూకా: 23:34). ఈ మొదటి మాటతో ఆయన దేహంలో నుండి స్రవించే రక్తదారలతో పాటు ప్రేమధారలు కూడా ఒలికిపోయిన విగా స్పష్టమవుతోంది. క్రీస్తు సిలువ వేయబడినప్పుడు ఆయనతోపాటు మరో ఇద్దరు దొంగలు కూడా సిలువ వేయబడ్డారు. క్రీస్తుకు కుడి ప్రక్కన వ్రేలాడుచున్న దొంగ మనస్సాక్షి, పశ్చాత్తాపం కలిగినవాడు. ఇక రెండవ దొంగ క్రీస్తుకు ఎడమవైపున వ్రేలాడుచూ నీవు దేవుడైన క్రీస్తువు కదా! నిన్ను నీవు రక్షించుకుని, మమ్ములను కూడా రక్షించమని ఎద్దెవ చేశాడు. అయితే..

• వివరాలు 2లో

## పేదలకు సి.ఎం.రిలీఫ్ ఫండ్ ఎంతో భరోసా : ఎం.పి.డా.బైరెడ్డి శబరి

**నంద్యాల హాస్పటల్,ఏప్రిల్ 17,ప్రభాతవార్త:**
రాష్ట్రంలో పేద వారికి ముఖ్యమంత్రి సహనిధి ఎంతో భరోసా నిస్తుందని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు లోక్‌సభ టిడిపి డిప్యూటి ఫ్లోర్ లీడర్ డాక్టర్.బైరెడ్డి శబరి అన్నారు. గురువారం ఎం.పి. కర్నూలు కార్యాలయంలో సి.ఎం.రిలీఫ్ ఫండ్ కింద మంజూరు అయిన చెక్కులను లబ్దిదారులకు అందజేశారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లడుతు సి.ఎం.రిలీఫ్ ఫండ్ భాధితులకు వెంటనే మంజూరు చేసి ధైర్యం అందిస్తూ ఆర్థిక బరోసా ఇస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు



నాయుడుకు ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో ఆర్థిక కష్టాలు ఉన్నా పేదలను ఆదుకునేందుకు సి.ఎం.ముందుంటారన్నారు. నంద్యాల జిల్లా గోస్పాడుకు చెందిన గటిక రాంప్రసాద్‌రెడ్డి రూ.2,15,300,ల చెక్కు, లక్ష్మీపురం పేటకు చెందిన పి.సాయిప్రియకు రూ.56,273ల చెక్కు, ఆళ్ళగడ్డకు చెందిన చిన్నదస్తగిరికి రూ.79,502ల చెక్కును, బనగానపల్లెకు చెందిన కె.జయంతికి రూ.జ23,400ల చెక్కు, కొత్తపల్లికి చెందిన గజ్జల వెంకటలక్ష్మికి రూ.50,431ల చెక్కు,కానాలకు చెందిన ముక్కు తిరుపతిరెడ్డికి రూ.81వేల చెక్కు, ఆత్మకూరు చెందిన పిట్టం వెంకట సుబ్బయ్యకు రూ.75,090ల చెక్కు, నంద్యాల బొమ్మల సత్రంకు చెందిన సోమ జయమ్మకు రూ.25,227లచెక్కు, దొర్నిపాడుకు చెందిన జి.నాగేంద్రకు రూ.30వేల చెక్కు ను ఎంపి లబ్దిదారులకు అందజేశారు. త పార్లమెంట్‌లో భారిగా పేదలకు వైద్యం అందించేందుకు రూ.6,36,223లు మంజూరు చేసిన సి.ఎం.కు ఎం.పి. కృతజ్ఞతలు తెలిపారు.

## తప్పుడు ఆరోపణలు చేయడం సరికాదు : కాటసాని రాంభూపాల్‌రెడ్డి

**కల్లూరు, ఏప్రిల్ 17, ప్రభాతవార్త:**
టిడిపి నాయకులకు ఒక న్యాయం మాకు ఒక న్యాయంఆ అని పోలీసులు దిగజారుడు ఉద్యోగాలు చేస్తున్నారని వైఎస్సార్‌సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి అన్నారు. తమ కార్యాలయం నందు మీడియా సమావేశం నిర్వహించిన అనంతరం మాట్లాడుతూ ఎల్లకాలం ఇదే ప్రభుత్వం ఉండదని పోలీసులు న్యాయం కొరకు డ్యూటి చేస్తే బాగుంటుందన్నారు. ఎంపీ శబరి నాపై అపద్దపు ఆరోపణలు చేయడం సరికాదని జగన్నాథగట్టుపై కబ్జాచేశాను అన్నట్లు మాట్లాడడం కరెక్టుకాదని రికార్డుపరంగా నిరూపించాలనే కానీ



ఇలాంటి అపద్దపు ఆరోపణలు చేయడం సరికాదన్నారు. ఎంపీ శబరికి విజ్ఞప్తి రేషన్ బియ్యాన్ని ఏవిధంగా పట్టుకున్నారో అదేవిధంగా వైన్‌షాపులను బార్ షాపులాగా మార్చుకొని అమ్ముకుంటూ గ్రామాల్లో బెల్టుషాపులు నడుపుకుంటే మీ కంట పడవా అని గుర్తుచేశారు కాటసాని రాంభూపాల్ రెడ్డి. ఈకార్యక్రమంలో వైసీపీ కార్పొరేటర్లు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## హజ్‌యాత్రికులకు.. వసతుల కల్పన

**- వ్యాక్సినేషన్ ప్రారంభించిన మంత్రి ఫరూక్**

**నంద్యాల, ఏప్రిల్ 17, ప్రభాతవార్త ప్రతినిధి :**
ఏపి నుంచి హజ్‌యాత్రకు వెళ్లే యాత్రికులందరికి ఎంబార్కేషన్ కేంద్రాల వద్ద రాష్ట్రప్రభుత్వం తరపున ప్రత్యేక వసతి సౌకర్యాలు ఏర్పాటుచేసినట్లు రాష్ట్రన్యాయమైనార్టీసంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండి.ఫరూక్ పేర్కొన్నారు. గురువారం నంద్యాలలోని నేషనల్ పిజీ కళాశాలలో జిల్లా హజ్ కమిటీ అధ్యక్షులు, నేషనల్ విద్యాసంస్థల చైర్మన్ డా.ఎస్.ఇంతియాజ్ అహ్మద్ అధ్యక్షతన హజ్‌యాత్రికులకు వ్యాక్సినేషన్ జరిగింది.ఈ కార్యక్రమాన్ని మంత్రి ఎన్ఎండి.ఫరూక్ ప్రారంభించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ ప్రస్తుత ఏడాది రాష్ట్రం నుంచి హజ్‌యాత్రకు 1630 మంది యాత్రికులు వెళు తున్నారన్నారు. హైదరాబాద్, బెంగళూరు ఎంబార్కేషన్ సెంటర్ల నుంచి వివిధ దశల్లో హజ్‌కు బయలుదేరడం జరుగుతుందన్నారు. ఎంబార్కేషన్ కేంద్రాల వద్ద యాత్రికులకు రాష్ట్రప్రభుత్వం తరపున అన్ని వసతులను ఏర్పాటుచేసినట్లు తెలిపారు. హజ్‌యాత్రకు వెళ్లే ప్రయాణికులకు సలహాలు, సూచనలు పూర్తిస్థాయిలో అందిస్తూ పవిత్రహజ్‌యాత్ర దిగ్విజయంగా జరిగేలా నంద్యాల జిల్లా హజ్ కమిటీ అధ్యక్షులు ఇంతియాజ్ అహ్మద్ చేస్తున్న సేవలు అభినందనీయమని మంత్రి అన్నారు. మొదటి దఫాలో హజ్‌కి వెళ్లే ప్రయాణికులకు వ్యాక్సినేషన్‌ను మంత్రి ఫరూక్ ప్రారంభించారు. అనంతరం హజ్‌యాత్రకు ఉపయోగపడే విధంగా ప్రత్యేకంగా తయారుచేసిన బ్యాగులను మంత్రి చేతులమీదుగా పంపిణీ చేశారు.
ఉర్దూప్రాముఖ్యతపై పోస్టరు విడుదల:ఏపి ఉర్దూ అకాడమి ఆధ్వర్యంలో ఉర్దూ బాషాభివృద్ధి కార్యక్రమంలో భాగంగా ఉర్దూబాష ప్రాముఖ్యతపై రూపొందించిన వాల్‌పోస్టర్లను మంత్రి పరూక్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూఉర్దూబాష మనదేశ భాష అని, గంగ జమున తేహజీబ్‌కు(హిందూ ఇస్లామిక్ సంస్కృతిక సమ్మేళనానికి )ఉర్దూభాష ఒక అత్యున్నత ప్రతీక అని అన్నారు. ఉర్దూభాష ఒక ప్రాంతం, ఒకవర్గం, ఒక మతానికి చెందినది కాదని, ఇది మన అందరి భాష అని పేర్కొన్నారు. మనందరం ఉర్దూభాష మాట్లాడటం నేర్చుకుని అందులోని మాధుర్యాన్ని చవిచూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉర్దూ అకాడమి డైరెక్టర్ షేక్ మహమ్మద్ గౌస్‌పీర్, నేషనల్ కళాశాలల ఏఓ రఫీ అహ్మద్, హాఫీజ్, అమ్జద్‌బాషా, తదితరులు పాల్గొన్నారు.




## కర్ణాటక మద్యం సరఫరాపై ఉక్కుపాదం మోపుతాం

**- అక్రమ మద్యం సరఫరా కట్టడికి చర్యలు**
**- ఆదోని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సీఐ ఎస్.కె.జె.సైదుల్**



**ఆదోనిరీగల్, ఏప్రిల్17, ప్రభాతవార్త;**
కర్ణాటక మద్యం సరఫరాపై ఉక్కుపాదం మోపుతామని, అక్రమ మద్యం సరఫరా కట్టడికి ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నట్లు ఆదోని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సీఐ ఎస్.కె.జె.సైదుల్ తెలిపారు. గురువారం మోటార్ సైకిల్‌పై అక్రమంగా కర్ణాటక మద్యాన్ని తరలిస్తున్న ఇద్దరిని అరెస్టు చేసినట్లు చెప్పారు. మండలంలోని పెసలబండ గ్రామానికి చెందిన నర్సారెడ్డి, కపటి గ్రామానికి చెందిన ఈడిగ హరిశ్చంద్రలు హోండా షైన్ బైకుపై 192 కర్ణాటక టెట్రా ప్యాకెట్లను తరలిస్తూ పట్టుబడ్డారన్నారు. వారి వద్ద నుంచి మోటార్ సైకిల్‌ను, 192 టెట్రా ప్యాకెట్లను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. అలాగే మద్యం సరఫరా చేసిన పెసలబండ గ్రామానికి చెందిన గిడ్డయ్యపై కూడా కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు చెప్పారు. ఎవరైనా అక్రమంగా కర్ణాటక మద్యాన్ని సరఫరా చేసినా, అమ్మినా అలాంటి వారిపై కేసులు నమోదు చేసి జైలుకు తరలిస్తామని హెచ్చరించారు. ఎంతటివారినైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

# సప్త సూక్తులు..పాప విమోచనానికి.. విముక్తులు..!

**(మొదటి పేజీ తరువాయి ) :**

కుడి వైపున ఉన్న దొంగ అతనిని గద్దించి "యేసూ! నీవు నీ రాజ్యంలోనికి వచ్చినపుడు నన్ను జ్ఞాపకం చేసుకో"మని" కోరుతాడు. అందుకు ప్రభువు రెండవ మాటగా "నేడు నీవు నాతో కూడా వరలోకంలో ఉందువ"ని నిశ్చయముగా చెప్పుచున్నాను" అనిపలికాడు.(లూకా:23:43). అక్కడ ఉన్న తండోపతండాల ప్రజలలో క్రీస్తు తల్లి మరియ కూడా ఉన్నారు. యేసుప్రభువు పడుతున్న శ్రమలను గురించి ఆర్తనాధంతో రోదిస్తూ దూరంగా ఉన్న ఆమెను యేసు తల ఎత్తి చూచి మూడవ మాటగా "అమ్మా! ఇదిగో నీ కుమారుడు"" అని తన శిష్యుడైన యోహాను వంక చూపెను. అదే విధంగా యోహాను వైపు చూసి "ఇదిగో నీ తల్లి"" (యోహా:19:25) అని తన తల్లివంక చూపెను. సిలువపై ప్రభువు పడుతున్న శ్రమలను చూచి సహించలేక సృష్టి యావత్తు గడగడ వణికెను. సూర్యుడు చీకటిగా మారడంతో ఆ దేశంలో అంధకారం అలుముకుంది. ఈ సమయంలో నాలుగవ మాటగా "ఏలీ..ఏలీ..లామా సబక్తాని""..అనగా "నాదేవా...! నాదేవా..! నన్నెందుకు చేయి విడిచితివి" (మార్కు:15:34) అంటూ పలికాడు. అది మిట్ట మద్యాహ్నం..తీవ్ర



ఎండకాలం..చెట్లు, చేమలు లేని గొల్గొత కొండప్రదేశం. పక్కలో బల్లెం పోటు, తలపై ముళ్ళ కిరీటం, రక్తం నీరులా ద్రవిస్తున్న తరుణంలో ఎవరికైనా దప్పిక వేయకమానదు. అందుకే అయిదో మాటగా "నేను దప్పికగొన్నాను""" అని (యోహాను:19:28) పలికెను. ఇక మానవకోటికి తాను చేయవలసిన బాహ్య, ఆత్మీయసేవను సమాప్తం చేయడంతో క్రీస్తు చేదు చిరక పుచ్చుకొని "సమాప్తమైనది" ".(యోహాను19:29) అంటూ ఆరవ మాటగా పలికాడు. ఇక క్రీస్తు చివరిగా పలికిన ఏడవ మాట "తండ్రీ ! నీ చేతికి నా ఆత్మను అప్పగించుకొనుచున్నాను"". (లూకా:23:40).. అంటూ ప్రాణం విడిచెను. క్రీస్తు తన సిలువ మరణంను తండ్రీ! అనే ప్రార్థనతో ప్రారంభించి, తిరిగి చివరిగా తండ్రీ! అనే ప్రార్థనతో తన్ను తాను అప్పగించుకొనుట ద్వారా తన కల్వరి పయణాన్ని ముగించాడు. ఇదే శుభ శుక్రవారం...గుడ్‌ఫ్రైడే.ఈ దినం ప్రతి చర్చిలలో క్రైస్తవులు ఉదయం నుండి మద్యాహ్నం వరకు ప్రత్యేక ప్రార్ధనలు జరుపుకుంటారు. లెంట్ కాలంలో 40రోజులు ఉపవాసం ఉండని క్రైస్తవులు గుడ్‌ఫ్రైడే రోజు మాత్రం ఇంటిల్లి పాటు ఉపవాసం ఉంటూ ఇంట్లో పొయ్యి వెలగించరు. ఈ దినమంతా శోకంతో ఉంటారు..

## వేదవతి ప్రాజెక్టును పట్టించుకోని పాలకులు

**-నిధుల కేటాయింపులను విస్మరిస్తున్న ప్రభుత్వాలు**
**-వేదవతి ప్రాజెక్టు నిర్మాణం కోసం ఈనెల24న ఆలూరులో మహాధర్నా**
**-వేదవతి ప్రాజెక్టు సాధన సమితీ కన్వీనర్ ఆదినారాయణ**



**ఆలూరు రూరల్, ఏప్రిల్ 17, ప్రభాతవార్త**

వేదవతి ప్రాజెక్టును పాలకులు, ప్రభుత్వాలు విస్మరిస్తున్నాయని వేదపతి ప్రాజెక్టు సాధనసమితి కన్వీనర్ ఆదినారాయణ విమర్శించారు. ఆలూరు ఆర్అండ్‌బి అతిథిగృహంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలోనే అతి తక్కువ వర్షపాతం కలిగి సారవంతమైన నల్లరేగడి భూములు కలిగిన హాలహర్వి, ఆలూరు, చిప్పగిరి, హోళగుంద, ఆదోని, కౌతాళం మండలాలకు ప్రదానంగా తాగునీరుతో పాటు 80వేల ఎకరాలకు సాగునీరు అందించేలా రూ.2వేల కోట్ల అంచనాలతో మంజూరుకాబడిన వేదవతి ప్రాజెక్టు నిర్మాణం నిధులు లేక ముందుకు సాగడం లేదు. మన ప్రాంత హక్కుగా కేటాయించబడిన 8టిఎంసిల నీటిని వినియోగించుకోవల్సిన ప్రాజెక్టు నిర్మాణం కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. ప్రాజెక్టుకు కావలసిన భూసేకరణ కోసం ప్రత్యేకంగా నిధులు విడుదల చేసి నిర్వాసితులకు మార్కెట్ ప్రకారం పరిహారం ఇవ్వాలన్నారు. బడ్జెట్ నిబంధనల్లో సవరణలు చేసి అంచనా మొత్తం 25శాతం విడుదల చేయాలన్నారు. కేటాయింపుల ప్రకారం 8టిఎంసిల నీటిని సద్వినియోగం చేసుకునేందుకు వీలుగా అలుగునిర్మాణంపై దృష్టి సారించి సుమారు 80వేల ఎకరాల ప్రతిపాది ఆయకట్టుకు సాగునీరు, అన్ని గ్రామలకు తాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలనే డిమాండులతో ఈనెల 24న ఆలూరు తహశీల్దారు కార్యాలయం వద్ద 2వేలమంది రైతులతో చేపట్టే మహాధర్నాకు పార్టీలకు అతీతంగా ప్రజాసంఘాలు, రైతుసంఘాలు, కమ్యూనిస్టుపార్టీలు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐఎంఎల్ డెమోక్రసీ నాయకులు నరసప్ప, రైతుసంఘం నాయకులు రాఘవే ంద్రారెడ్డి, శ్రీనివాసులు, అరికెర వెంకటేశ్వర్లు, మాజీ ఎంపిటిసి తిమ్మప్ప, దుబ్బలింగ, తదితరులు పాల్గొన్నారు.

## సీసీ డ్రైన్‌ను పరిశీలించిన సెంట్రల్ టీమ్



**సిబెళగల్, ఏప్రిల్17, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన సిబెళగల్‌లో ఎంపి ల్యాండ్ స్ నిధులతో నిర్మించిన సీసీ డ్రైన్‌ను సెంట్రల్ టీమ్ సభ్యులు గురువారం పరిశీలించారు. వివరాల మేరకు 2022-2023 సంవత్సరానికిగాను ఎంపీ ల్యాండ్స్ రూ.14.97లక్షలతో పట్టణంలోని బాపణి నాగయ్య పొలం నుండి హరిజన మారెప్ప ఇంటి వరకు నిర్మించిన సీసీ డ్రైన్‌ను సెంట్రల్ టీమ్ సభ్యులు పి.ఎస్.రాజేష్, పి.ఎస్.హేమంత్ కుమార్‌లు పరిశీలించారు. డ్రైన్ కాలువ నిర్మాణం యొక్క నాణ్యతను వారు పరిశీలించినట్లు పీఆర్ డీఈ ఈ కర్రెన్న తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పీఆర్ ఏఈ గంగరాజు, పీఆర్ ఏఈఈ వెంకటప్రకాష్, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు శ్రీరాములు, పంచాయతీ కార్యదర్శి సునీల రాణి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థిని పైతరగతులకు ప్రమోట్ చేయాలి : ఎంఈవో

**కోసిగి, ఏప్రిల్ 17, ప్రభాతవార్త :**



కోసిగి మండలంలోని ప్రతి పాఠశాలకు చెందిన ప్రతి విద్యార్థిని పైతరగతులకు ప్రమోట్ చేయాలని ఎంఈవో-1 మొయినుద్దిన్ అన్నారు.. గురువారం స్థానిక ఎంఆర్‌సీ భవనంలో మండలంలోని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సమావేశాన్ని ఎంఈవో-2 శోభారాణి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్బంగా ఎంఈవో-1 మొయినుద్దిన్ మాట్లాడుతూ ప్రతి పాఠశాలకు సంబంఇంచి స్కూల్ ప్రొఫైల్ సిద్దంగా ఉండాలన్నారు..పాఠశాలల్లో చదువుతున్న ప్రతి విద్యార్థిని తరువాత తరగతికి ప్రమోట్ చేసి ట్రాన్సి షన్ వంద శాతం పూర్తి చేయాలన్నారు.. ముఖ్యంగాఅంగన్‌వాడీ సిబ్బంది ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు అందరితో కలిసి అడ్మిషన్ క్యాంపెయిన్ నిర్వహించి 21వ తేది నుండి ప్రతి విద్యార్థిప్రమోట్ చేయబడి తరగతిలో కూర్చున్నట్లు ప్రధానోపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని సూచించారు.. ప్రతి పాఠశాలలో నెలకు ఒకసారితప్పనిసరిగా ఉపాధ్యాయులతో రివ్యూ మీటింగ్ జరపాలని, రివ్యూలో పాఠ్య ప్రణాళిక, సిలబస్ నోట్స్ కరెక్షన్, విద్యార్థుల అభ్యసనసామర్థ్యాల అవసరాలను విద్యాంజలి పోర్టల్ నందు నమోదు చేసుకోవాలని సూచించారు.. పాఠశాలలో చదువుతున ప్రతి విద్యార్థికి పాఠశాలపున:ప్రారంభం నాటికి అపార్ ఐడి ఉండేలా చర్యలు తతీసుకోవాలన్నారు.. ప్రతి పాఠశాలలో గణిత, సైన్స్, సోషల్‌క్లబ్‌లతో పాటు ఎనర్జీక్లబ్, ఈగల్‌క్లబ్, ఎకోక్లబ్‌లు నిర్వహించాలనా న్నరు..ఈ సమావేశంలో జెడ్‌పిహైస్కూల్ హెచ్‌ఎంలు ఖలీల్ అహ్మద్, నాగేశ్వరీదేవి, బందేనవాజ్, ఆయాపాఠశాల హెచ్‌ఎంలు, తదితరులు పాల్గొన్నారు..

## వార్డులో నెలకొన్న సమస్యలు పరిష్కరించండి

**వెల్దుర్తి, ఏప్రిల్17, ప్రభాతవార్త**



వెల్దుర్తి పట్టణంలోని 6,15 వార్డులలోని నెలకొన్న త్రాగునీటి, డ్రైనేజి, రహదారి సమస్యలను పరిష్కరించాలని తెదేపా యువనాయకులు బొమ్మన రమాకాంత రెడ్డి గ్రామపంచాయతీ ఇఓ లక్ష్మీనాథ్‌కు సూచించారు. పట్టణంలోని పలువార్డులో బొమ్మన రమాకాంత్‌రెడ్డి తిరుగుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వారికి అవసరమైన మౌలికవసతుల సమస్యలను త వ్వరలోనే పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట తెదేపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 16వ ఆర్థికసంఘం ద్వారా నిధులు కేటాయించాలి



**కొత్తపల్లె, ఏప్రిల్ 17, ప్రభాతవార్త:**

16వ ఆర్థిక సంఘం ద్వారా సిపిడబ్ల్యూఎస్ స్కీంకు నిధులు కేటాయించాలని జడ్పీటిసి సోమల సుధాకర్‌రెడ్డి కోరారు. గురువారం ఆయన తిరుపతి పట్టణంలోని కలెక్టర్ కాంప్లెక్స్ నందు నిర్వహించిన జడ్పీటిసి, ఎంపీపీలు సర్పంచ్‌ల సమావేశంలో పాల్గొన్నారు. ఈసందర ్భంగా జిల్లాలో 30 నుంచి 40 సంవత ్సరాల నుంచి గ్రామాలకు సీపీడబ్ల్యూఎస్ స్కీం ద్వారా నీటి సరఫరా చేస్తున్నారన్నారు. ప్రజలకు మంచి నాణ్యమైన నీటిని సరఫరా చేయాలంటే పైపులైన్లు, మోటార్లు, మరమ్మత్తులు చేయించాలన్నారు. ఇందుకోసం 16వ ఆర్థిక సంఘం ద్వారా నిధులు కేటాయించాలని 16వ ఆర్థిక సంఘం ఛైర్మన్ అరవింద్ పనగారియా మెంబర్ అన్నీ జార్జ్ మాథ్యూలకు ఖర్చులకు చెందిన నిధులపై నివేదిక తయారుచేసి వారికి అందించామన్నారు. స్పందించిన వారు ఈ పరిష్కారం చేసేందుకు కృషిచేస్తామని హామి ఇచ్చారని ఆయన తెలిపారు.

## నవదాన్యాల పంటలపై రైతులకు అవగాహన



**ఆత్మకూరు, ఏప్రిల్17, ప్రభాతవార్త:**

నవదాన్యాల పంటలు రైతులకు, భూమికి ఉపయోగపడతాయని ప్రకృతి వ్యవసాయ నాగరాజు, మహెబుబ్‌బాష, సయ్యద్ బాషలు తెలిపారు. గురువారం శ్రీపతిరావుపేట గ్రామంలో ప్రకృతి వ్యవసాయంలో భాగంగా పిఎండిఎస్ నవదాన్యాల సాగులో పచ్చిరొట్ట ఎరువుల విత్తనాలు తయారు చేయడం జరిగింది. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ తృన దాన్యాలు పప్పు దినుసులు, చిరుదాన్యాలు, పచ్చిరొట్ట ఎరువులు, ఆకుకూరల కూరగాయాలు, తీగ జాతి రకాలు 30 రకాల విత్తనాలు అన్నింటిని కలిపి ఒక ఎరానికి 8కేజిల నవదాన్యాల కిట్లను తయారు చేయడం జరిగిందన్నారు. రూ.800లు ప్రతి ఒక్క రైతు తమ యొక్క పొలంలో నవదాన్యాలు సాగు చేసుకోవాలని, పచ్చిరొట్టె ఎరువులను వేసుకొని భూసారాన్ని పెంచుకోవాలని అవగాహన కలి ్పంచారు. ఈ నవదాన్యల వల్ల భూమిలో కావాలిసినటువంటి సూక్ష్మజీవులకు వేరు వ్యవస్థ ద్వారా ఆహారాన్ని అందించడం, భూమికి పోషకాలు, ఖనిజ లవణాలను అందించడం ప్రధాన పంటకు రోగనిరోధక శక్తిని అందించడంలో భూతాపాన్ని గురికాకుండా చేయడంలోను ఉపయోగపడుతుందన్నారు. ఈ కార ్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ విఏఏ ముర్తుజావలి, శశికళ, అనిష్‌భాష, వరలక్ష్మి, వెలుగు సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులు, రైతులు పాల్గోన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో రూ.10,000 జరిమానా

**రుద్రవరం, ఏప్రిల్ 17, ప్రభాతవార్త**

డ్రంక్ డ్రైవ్‌లో పట్టుబడిన మండలంలోని ముత్తలూరు గ్రామానికి చెందిన బిరుసంటిపుల్లయ్యకు రూ.10,000 జరిమానా విధించినట్లు రుద్రవరం ఎస్ఐ వరప్రసాద్ గురువారం తెలిపారు. పట్టుబడిన ముద్దాయిని ఆళ్లగడ్డ జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ ఎదుట హాజరుపరుచగా జడ్జి జరిమానా విధించారన్నారు. రోడ్డు భద్రతా నియమాలను పాటించడంతో పాటు మద్యంసేవించి వాహనాలను నడపవద్దని సూచించారు. అర్ధాంతరంగా జీవితాలను ముగించి అయినవారిని ఇబ్బందిపెట్టకుండ ఉండాలంటే దుర్వ్యసనాలకు దూరంగా ఉండి కుటుంబ అభ్యున్నతితో పాటు పిల్లలకు బంగారు భవిష్యత్తు అందించి ఆదర్శంగా నిలవాలని ఎస్ఐ కోరారు.

## నాగలూటి గూడెంలో సంఘమిత్ర సభ్యులు సేవలు



**ఆత్మకూరు, ఏప్రిల్17, ప్రభాతవార్త:**

దత్తత గూడెం నాగలూటిలో సంఘమిత్ర అధ్యక్షులు చిలుకూరు శ్రీనివాస్, కార్యదర్శి కర్నాటి నాగసుబ్బారెడ్డిలు గురువారం సందర్శించారు. అడవి బిడ్డలను అక్కున చేర్చుకుని అవసరాలు తీరుస్తున్న సంఘమిత్ర సభ్యుల ప్రేమకు మురిసి వారి చేయి పట్టుకొని ఫోటోలు దిగుతున్నారు. దత్తత గూడెలలో నిరంతరం సేవలో, వైద్య సేవలతో పాటు దుస్తులు పంపిణి చేయడం, మలమల మాడ్చే ఎండల్లో ఒల్లు కప్పుకోను జానెడు గుడ్డకు నోచుకోని అభాగ్యులకు దుస్తులు పంపిణి చేశారు. సంఘమిత్ర కార్యవర్గ సభ్యుడు ఉసిరికాయాల వెంకట రమణయ్య గౌడు, సేవా ప్రముఖ్ శ్రీనివాస్, బాలరాజు, పాఠశాల ఉపాధ్యాయుడు శివాజి తదితరులు పాల్గోన్నారు.

## ఉద్యోగభద్రత కల్పించాలి



**గోనెగండ్ల, ఏప్రిల్, 17, ప్రభాతవార్త**

వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖలో పనిచేస్తున్న ఎంఎల్‌హెచ్‌పీలకు ఉద్యమ భద్రత కల్పించాలని ఆ సంఘం నాయకులు హరికృష్ణ, జ్యోష్న కోరారు. గురువారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట ఎంఎల్‌హెచ్‌పీలు మా సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ధర్నా నిర్వహించారు. అనంతరం పుర వీదుల గుండా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయూస్మాన్ భారత నిబంధనల ప్రకారం ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. ఎన్‌హెచ్‌ఎంత సమానంగా 23 శాతం వేతన సవరణ జరగాలన్నారు. అలాగే పని ఆధారిత ప్రోత్సాహలను క్రమబద్దీకరించి ఈపీఎఫ్ఓ పునరుద్దరించాలని క్లినిక్ అద్దెబకాయిలను వెంటనే క్రమబద్దీకరించి నిర్థిష్టమైన జాబ్ చార్ట్ అందించాలని కోరారు. ఎప్ఆర్ఎస్ నుంచి సీహెచ్‌వోలను మినహాయింపు ఇవ్వాలని అలాగే హెచ్ఆర్ పాలసీ, ఇంక్రిమెంట్, ట్రాన్స్ ఫర్, ఎక్స్ గ్రేషియా పితృత్యసెలవులు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రహమత్, రేష్మ, రాజేశ్వరి, సుశీ, రిఫాన్, సుశీల, తులసి పాల్గొన్నారు.

## మండల సర్వసభ్య సమావేశానికి విద్యుత్ ఏఈ డుమ్మా..

**- విద్యుత్ ఏఈపై అసహనం వ్యక్తం చేసిన ఎంపీడీఓ**




**మద్దికెర, ఏప్రిల్17, ప్రభాతవార్త;** స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఎంపీపీ అనిత యాదవ్ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. విద్యుత్‌శాఖ నుంచి విద్యుత్ ఏఈ రాకపోవడంతో వారి సిబ్బందిపై అసహనం వ్యక్తం చేశారు. గతంలో జరిగిన సమావేశానికి కూడా ఎలాంటి సమాచారం అందించకుండా రాలేకపోయాడు. పై అధికారులకు ఈ సమాచారాన్ని తెలియజేస్తామని ఎంపీడీఓ కొండయ్య తెలిపారు. వివిధశాఖల అధికారులు ఇప్పటివరకు జరిగిన అభివృద్ధి పనులను వివరించారు. మండలంలో చలివేంద్రాలు ఒకటి కూడా ఏర్పాటు చేయలేదని, ప్రజాప్రతినిధులు చొరవ తీసుకుని ఏర్పాటు చేయాలని తహసీల్దార్ హుసేన్ కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ మురళీధర్‌రెడ్డి, ఎంపీడీఓ కొండయ్య, ఎంపీటీసీలు, సర్పంచులు, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

## వంద శాతం ప్రభుత్వ నిధులతోనే తాగునీటి సమస్య పరిష్కారం

**- మున్సిపల్ కమిషనర్ హరిప్రసాద్**



**బేతంచెర్ల, ఏప్రిల్17, ప్రభాతవార్త:** నగర పంచాయతీ పరిధిలో ఎక్కడ నీటి సమస్య తలెత్తినా వంద శాతం ప్రభుత్వ నిధులతోనే పరిష్కరిస్తున్నామని మున్సిపల్ కమిషనర్ హరిప్రసాద్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వేసవి కాలం ప్రారంభం నుండే ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాష్‌రెడ్డి ఉన్నత స్థాయి అధికారులతో చర్చించి నీటి సమస్య తలెత్తకుండా ఉండేందుకు ప్రభుత్వం నుండి నిధులు అందించడం జరిగిందని ఆ మేరకు సంబంధిత శాఖ అధికారులు, మంత్రులు సైతం తమతో సమీక్ష జరుపుతున్నార న్నారు. ఎక్కడ ఎవరి సొంత నిధులు నీటి సమస్య పరిష్కారానికి వెచ్చించడంలేదని ప్రభుత్వ నిధులే వంద శాతం వినియోగిస్తున్న విషయాన్ని గుర్తించాలని తెలిపారు.

## ఎస్సీ కార్పొరేషన్ రాయితీ రుణాల కొరకు ధరఖాస్తు చేసుకోండి

**- ఎంపీడిఓ చంద్రశేఖర్**

**పాములపాడు (రూరల్), ఏప్రిల్ 17, ప్రభాతవార్త:** షెడ్యూల్డ్ కులాలకు చెందిన నిరుద్యోగ యువతీ యువకులు కార్పొరేషన్ ద్వారా ఇచ్చే సబ్సిడీ లోన్ల కొరకు ధరఖాస్తుచేసుకోవాలని ఎంపీడిఓ చంద్రశేఖర్ కోరారు. ఆయన మాట్లాడుతూ 2025-26 సంవత ్సరానికి షెడ్యూల్ కూలాలకు చెందిన వారు ఆర్థికంగా స్థిరపడేందుకు ప్రభుత్వం కార్పొరేషన్ రుణాలను మంజూరు చేసిందని తెలిపారు. ధరఖాస్తు చేసుకునేవారు 21 సంవత ్సరాల నుండి 50 సంవత ్సరాల లోపు గలవారై ఉండాలి. అధార్‌కార్డు, కుల ధృవీకరణ పత్రం, ఆదాయ సర్టిఫికెట్, రెండు పాస్‌ఫోటోలతో ధరకాస్తుచేసుకోవాలన్నారు. మండలానికి 13 యూనిట్లు వచ్చినట్లు తెలిపారు.

## దళిత జాతి అభివృద్ధి మరియు సంక్షేమం కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం

**కర్నూలు హాస్పిటల్, ఏప్రిల్ 17, ప్రభాతవార్త:**



కొన్ని దశాబ్దాలుగా రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా వెనకబడిన మాదిగలకు ఇతర ఎస్సీ ఉప కులాల వారికి న్యాయం చేయాలని అనే అలోచనతో ఎస్సీవర్గీకరణకు అమోదం తెలిపిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మ ంత్రివర్గ సభ్యులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు మరియు ఎన్డీయే కూటమి ప్రభుత్వానికి దళిత జాతి తరుపున కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్, జిలా టిడిపి ఎసీ ్ససెల్ అధ్యక్షులు ధరూర్ జేమ్స్ పేర్కొన్నారు. మాదిగలు మరియు ఇతర ఎస్సీ ఉపకులాల వెనకబాటును పేదరికాన్ని ఎమ్మార్పీఎస్ పోరాట నేపధ్యాన్ని ఎస్సీ వర్గీకరణ కోసం మాదిగలు చేసిన ఆత్మబలిదానాలు గ్రహించిన చంద్రబాబు నాయుడు ఆర్థికంగా, రాజకీయంగా వెనకబడిన మాదిగలకు మరియు ఇతర ఉప కులాల వారికి న్యాయం చేయడం కోసం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయానికి అనుగుణంగా ఎన్టీఆర్ సామాజిక న్యాయం అనే సిద్దాంతాన్ని కట్టుబడి 1997లో ఎస్సీవర్గీకరణకు అనుకూలంగా నిర్ణయం తీసుకొని 2000 సంవత ్సరంలో ఏబిసిడిలుగా వర్గీకరించడం 2004 వరకు అమలులో ఉండడం వల్ల మాదిగలు మరియు ఇతర కులాల వారికి 23500 ఉద్యోగాలు లభించాయని పేర్కొన్నారు.

## వ్యవసాయ పరికరాలను సద్వినియోగం చేసుకోండి

**హోళగుంద ఏప్రిల్ 17, ప్రభాతవార్త:**



మండల వ్యవసాయ అధికారి ఆనంద్ లోక్ దళ్‌ప్రభుత్వం అందించే రైతులకు సబ్సిడీపై వ్యవసాయ పరికరాలను సద్వినియోగం చేసుకోవలని హోళగుంద మండల వ్యవసాయ అధికారి ఆనంద్ లోక్ దళ్ అన్నారు ఈ సందర్భంగా గురువారం స్థానిక రైతు సేవా కేంద్రం నందు గురువారం రైతులకు సబ్సిడీపై మంజూరైన వ్యవసాయ పరికరాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి ఆనంద్ లోక్ దళ్ మాట్లాడుతూ సబ్సిడీ పరికరాల కోసం దరఖాస్తు చేసుకున్న 18 మంది రైతులకు సబ్సిడీపై హోండా పవర్ స్ప్రేయర్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ డాక్టర్ తిప్పయ్య, కూటమి నాయకులు మాట్లాడుతూ ఆలూరు తెదేపా ఇన్చార్జి వీరభద్ర గౌడ్ ఆదేశాలతో రైతులకు సబ్సిడీ కింద మందు పిచికారి స్ప్రేయర్లను అందించడం జరిగిందని అన్నారు. రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పంపాపతి, అబ్దుల్ సుభాన్, దిడ్డి వెంకటేష్, ఎర్రి స్వామి, వీరన్న గౌడ్, మోయిన్, తోక వెంకటేష్ తిక్కస్వామి బాగోడి రాము, చిదానంద, ప్రసాద్, మహేష్, జనసేన కన్వీనర్ అశోక్, వరాల వీరేష్, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు

# ఎన్ఏపి వాటర్‌నే సరఫరా చేయండి

- ఎస్ఎస్ ట్యాంకు నీటితో ప్రజలకు ఇబ్బందులు
- గతంలో మాదిరే నీటిని సరఫరా చేయాలి
- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌ను కోరిన కల్లుదేవకుంట సర్పంచ్
- సానుకూలంగా స్పందించిన ఆర్‌డబ్ల్యుఎస్ ఈఈ

**మంత్రాలయం,ఏప్రిల్ 17,ప్రభాతవార్త:**
మండల పరిధిలోని కల్లుదేవకుంట గ్రామానికి గతంలో మాదిరిగానే ఎన్ఏపి వాటర్‌ను సరఫరా చేయాలని గ్రామసర్పంచ్ రవీంద్రారెడ్డి ఆర్‌డబ్ల్యుఎస్ ఈఈ పద్మావతిని కోరారు. గ్రామ ప్రజలతో కలిసి ఆదోనిలోని ఎగ్జిక్యూటివ్ కార్యాలయంలో ఉన్న ఈఈని కలిసి తమగ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్యను పరిష్కరించాలని విన్నవించారు. ఎన్ఏపి వాటర్, ఎస్ఎస్‌ట్యాంకు వాటర్ రెండింటిని తీసుకెళ్ళి ఈఈకి చూపించారు. ఎస్ఎస్ ట్యాంకు నీటితో ప్రజలకు తీవ్ర ఇబ్బందులు పడాలి స్వ వస్తుందని ఈఈ దృష్టికి తీసుకెళ్ళారు. గతంలో ఎన్ఏపి వాటర్ కల్లుదేవకుంట గ్రామానికి వదిలేవారని అయితే మంత్రాలయంలో ఉన్న జగనన్న కాలనీకి ఎన్ఏపి వాటర్ పైప్‌లైన్ వేయించడంతో తమ గ్రామానికి తాగునీటి సమస్య ఏర్పడిందని అన్నారు. కావున మా గ్రామానికి రావాలి స్న ఎన్ఏపి వాటర్‌ను వేరేచోటికి వదిలి మాకు అన్యాయం చేస్తున్నారంటూ గ్రామ ప్రజలతో కలిసి ఈఈకి తమ ఆవేదనను వ్యక్తం చేశారు. కావున గతంలో మాదిరే మా గ్రామానికి ఎన్ఏపి వాటర్‌ను సరఫరా చేయాలని కోరారు. రెండింటి నీటిని పరిశీలించిన ఈఈ తప్పకుండా అధికారులతో మాట్లాడి ఎన్ఏపి వాటర్‌నే మీ గ్రామానికి వచ్చేవిధంగా చర్యలు తీసుకుంటామని ప్రజలకు హామీ ఇచ్చారు. వెంటనే సబ్‌కలెక్టర్‌తో ఈఈ మాట్లాడారు. త్వరలోనే గ్రామ తాగునీటి సమస్యను పరిష్కరిస్తామన్నారు. వీరివెంట ఏఈ వెంకటరాముడు తదితరులు ఉన్నారు.



# కన్నుల పండుగగా భం భం స్వామి ఉరుసు



**చిప్పగిరి, ఏప్రిల్ 17, ప్రభాతవార్త :**
చిప్పగిరిలోని భంభం సాహెబ్ ఊరుసు కనుల పండుగ నిర్వహించారు. గురువారం డాక్టర్ సయ్యద్ ఆరివుద్దీన్ హమ్స్ ఖాదిరి ఆధ్వర్యంలో ఉరుసు షంషీరును గుర్రంపై ఉంచి గ్రామ వీధుల గుండా ఊరేగించారు. దర్గా స్థలదాత గొల్ల రంగప్ప ఇంటి వరకు షంషీర్ ఉత్సవం కొనసాగించారు. మార్గమధ్యంలో వేలాదిమంది భక్తులు పాల్గొని షంషీర్ ఉత్సవాన్ని తిలకించారు. సలాములు ఫాతిహా జరిపి చదివింపులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే విరుపాక్షి, సర్పంచ్ గోవిందరాజులు, ఎం పి టి సి సభ్యురాలు ఎల్లంకి రజిని, బర్మే సుమలత, టిడిపి, వైయస్సార్సీపి నాయకులు పాల్గొన్నారు. దర్గా ఆవరణలో కొట్టం నారాయణస్వామి ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. పూల హారాలు వేసి స్వామిని దర్శించుకున్నారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వేలాది మంది భక్తులు భం భం బాబా దర్గాలో ముక్కులు తీర్చుకున్నారు.

# మార్కులే జీవితం కాదు



**కొత్తపల్లె, ఏప్రిల్ 17, ప్రభాతవార్తః** పరీక్షలో వచ్చే మార్కులే జీవితం కాదని జిసిడిఓ నాగ సువర్చల అన్నారు. గురువారం కేజీబీవి పాఠశాలలో కేరిర్ మెంటల్ హెల్త్ కౌన్సిలర్ల ఆధ్వర్యంలో విద్యార్థులకు మార్కులే జీవితమా అనే అంశంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జీసిడిఓ మాట్లాడుతూ అత్మస్థైర్యం సాధించాలన్న తపన ఉంటే ఎంతటి కష్టాలైన ఎదుర్కొవచ్చు. పరీక్షలో మార్కులు, ర్యాంకులు భవిష్యతు కాదన్నారు. తక్కువ మార్కులు వచ్చినా, ఫెయిల్ అయినా జీవితం ముగిసిపోదు నిరాశ చెందకుండా మరింత ఆత్మస్థైర్యంతో ముందుకు సాగితే జీవితంలో ఎన్నో విజయాలు సాధించవచ్చున్నారు. ఈకార్యక్రమంలో మెంటల్ కౌన్సిలర్లు శ్రీరాం, నాగన్న, సునీత, పాఠశాల ప్రిన్సిపాల్ కృష్ణాబాయి తదితరులు పాల్గొన్నారు.

# 20న అవోపా, వామ్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్యశిబిరం

**ఆదోనిలీగల్, ఏప్రిల్17, ప్రభాతవార్త;** ఆదోని పట్టణంలో మొట్టమొదటిసారిగా కనీవినీ ఎరుగని రీతిలో 3 మంది వైద్యులతో 25 మంది స్టాఫ్‌తో మూడు పెద్ద ఆసుపత్రుల అనుసంధానంతో ఉచిత మెగా వైద్యశిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు దాత, ఎన్ఆర్ఐ కాకుబాళ్ నగేష్, అవోపా ఆదోని పట్టణాధ్యక్షుడు వంకదారు శ్రీనాథ్‌గుప్తాలు తెలిపారు. ఈ మేరకు గురువారం వారు విలేకరులతో మాట్లాడుతూ ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ (అవోపా), ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ (వామ్) ఆధ్వర్యంలో కిమ్స్ ఆసుపత్రి కర్నూలు, నంద్యాల శాంతిరామ్ ఆసుపత్రి, అపోలో ల్యాబ్ ఆధ్వర్యంలో ఈనెల 20వ తేదీన ఆదోనిలోని ఎస్కేడీ కాలనీ సంస్కృతి ఫంక్షన్‌హాల్ (వైట్ హౌస్ పక్కన)లో ఈ మెగా వైద్యశిబిరాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో గుండె, ఎముకలు, గొంతు, ముక్కు, చెవి, కళ్లు, ఉచిత కంటి ఆపరేషన్ల కూడా నిర్వహిస్తామన్నారు. అర్హులైన వారికి రూ. 2500 విలువైన 2డీ ఎకో టెస్ట్, ఈసీజీ, బీపీ, షుగర్ తదితర వైద్య పరీక్షలను ఉచితంగా చేపడతామన్నారు. ఈ అవకాశాన్ని అనారోగ్య సమస్యలున్న వారు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# గిన్నిస్ వరల్డ్ రికార్డులో విద్యార్థికి చోటు

- గిన్నిస్ వరల్డ్ రికార్డులో స్థానం దక్కించుకున్న విద్యార్థి హెచ్.బి.ఐజాక్ న్యూటన్

**ఆదోనిలీగల్, ఏప్రిల్17, ప్రభాతవార్త;**




ఆదోని పట్టణంలోని కిడ్డీస్ రూట్స్ గ్లోబల్ స్కూల్‌లో 5వ తరగతి చదువుతున్న హెచ్.బి.ఐజాక్ న్యూటన్ గిన్నిస్ వరల్డ్ రికార్డులో స్థానం దక్కించుకున్నాడు. డిసెంబర్ 1వ తేదీన విజయవాడలోని హల్లేల్ సంగీత పాఠశాల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో 1046 మంది ఒకే సమయంలో సంగీత పరికరమైన కీబోర్డు వాయించి గిన్నిస్ రికార్డు నెలకొల్పాడు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు హెచ్‌ఈడీ సుధాకర్, ఎం.సురేఖతో కలిసి పాల్గొన్నాడు. ఈనెల 14వ తేదీన హైదరాబాద్‌లో హల్లే సంగీత స్థాపకుడు అగస్టీన్ దండిగి చేతులమీదుగా అవార్డును అందుకున్నాడు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్స్ జి.కె.శివనారాయణరెడ్డి, చిన్నప్పరెడ్డి, ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేశారు.

# 19న జిల్లా స్థాయి చదరంగం పోటీలు

**నంద్యాల టెక్కె, 17 ఏప్రిల్, ప్రభాతవార్త:**
ఈనెల 19వ తేదీన నంద్యాల జిల్లా స్థాయి చదరంగం పోటీలు నిర్వహిస్తున్నట్లు నంద్యాల జిల్లా చెస్ సంఘం అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్. జి. రవికష్ణ, జి.రామసుబ్బారెడ్డిలు తెలిపారు. ఆంధ్ర చెస్ అసోసియేషన్ నిర్వహించే రాష్ట్ర స్థాయి చదరంగం పోటీలలో పాల్గొనే జిల్లా జట్ల ఎంపిక కోసం నంద్యాల జిల్లా చెస్ సంఘం ఆధ్వర్యంలో చదరంగం పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 19వ తేది శనివారం మధ్యాహ్నం 3గంటలకు నెరవాటి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో 7, 9 సంవత్సరాలలోపు బాలబాలికలకు వేర్వేరు విభాగాల్లో పోటీలు ఉంటాయని తెలిపారు. 18వ తేది సాయంత్రం 6గంటల లోపు ఏపీ చెస్ వెబ్‌సైట్‌లో పేర్లు నమోదు చేసుకోవాలని ఇతర వివరాల కోసం 9010451585 నంబరులో సంప్రదించవచ్చని వారు తెలిపారు.

# హజ్ కమిటీ సభ్యుడిగా సూరి మన్సూర్ అలీ ఖాన్

**కర్నూలు హాస్పిటల్, ఏప్రిల్ 17, ప్రభాతవార్తః**



రాష్ట్ర ప్రభుత్వం నియమించిన హజ్ కమిటీలో తెలుగుదేశం పార్టీ మైనార్టీ విభాగం రాష్ట్ర అర్గనైనింగ్ సెక్రెటరీ సూరి మన్సూర్ అలీఖాన్‌కు చోటు దక్కింది. సేవా కార్యక్రమాలు చేస్తున్న ఆయన్ను సామాజిక కార్యకర్తల విభాగం కింద హజ్ కమిటీ సభ్యుడిగా నియమిస్తు రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ కార్యదర్శి శ్రీధర్ ఉత్తర్వులు జారీచేశారు. ఈకమిటీ పదవికాలం మూడేళ్లు ఉంటుంది. హజ్ కమిటీ సభ్యుడిగా తనను నియమించిన సిఎం చంద్రబాబు నాయుడుకు సేవా కార్యక్రమాలు చేయాలని ప్రోత్సహించిన రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్‌కు ఆయన ధన్యవాదాలు తెలిపారు. తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానన్నారు. ప్రజలకు సేవ చేసేందుకు ఎప్పుడు మందుంటానని ఆయన చెప్పారు.

# అగ్నిప్రమాదాలపై విద్యార్థులకు అవగాహన

**ఆలూరు రూరల్, ఏప్రిల్ 17, ప్రభాతవార్త**
అగ్నిప్రమాదాలపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని ఆలూరు అగ్నిమాపక అధికారి ఖాద్రి అన్నారు. గురువారం ఆలూరు ప్రగతిస్కూల్‌లో అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఇంట్లో గ్యాస్ లీక్ అయి మంటలు చెలరేగితే భయపడకుండ తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ గురునాథ్, లీడింగ్ ఫైర్‌మెన్‌లు కిరణ్, ఆనంద్, అహమ్మద్‌బాష, డ్రైవర్ వెంకటేష్‌లు పాల్గొన్నారు.



# టీడీపీ ప్రభుత్వంతోనే బడుగు బలహీన వర్గాల అభివృద్ధి


- ఎస్సీ వర్గీకరణ ఆర్డినెన్స్‌కు కేబినెట్ ఆమోదం హర్షణీయం - దళిత నాయకులు




**బనగానపల్లెరూరల్, ఏప్రిల్17, ప్రభాతవార్త:**
బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి, సంక్షేమం కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని మరోసారి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రుజువు చేశారని, ఎస్సీ ఉపవర్గీకరణ ఆర్డినెన్స్ కేబినెట్ ఆమోదం తెలపడం హర్షించదగ్గ విషయమని స్థానిక దళిత సంఘాల నాయకులు పేర్కొన్నారు. గురువారం దళిత సంఘాల నాయకులు స్థానిక టీడీపీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో రాజీవ్‌రంజన్ మిశ్రా ఇచ్చిన నివేదిక, దాని పై మంత్రుల కమిటీ ఇచ్చిన నివేదిక పై కేబినెట్ చర్చించిందన్నారు. వీటి ప్రకారం 200 పాయింట్ల రోస్టర్ అమలుకు నిర్ణయించిందని త్వరలోనే విడుదల చేయనున్న డీఎస్సీ నోటిఫికేషన్‌తోనే విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు సమానంగా అందేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకోనుందన్నారు. ఎస్సీ ఉపవర్గీకరణ కింద గ్రూప్-1లో 12 ఉపకులాలకు 1 శాతం, గ్రూప్-2లో 18 ఉపకులాలకు 6.5శాతం, గ్రూప్-3లో 29 ఉపకులాలకు 7.5శాతం రిజర్వేషన్లు అమలయ్యేలా ఆమోదం తెలిపిందన్నారు. అలాగే అన్ని జిల్లాల్లో ఈ ఆర్డినెన్స్ అమలులోకి వస్తుందని ప్రభుత్వం స్పష్టం చేసిందని వారు తెలిపారు. దళితులు, గిరిజనులను షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలుగా గుర్తించి సమాన అవకాశాలను అందించాలనే లక్ష్యంతో రాజ్యాంగంలోని ఆర్టికల్ 16(4)తో రిజర్వేషన్లను తీసుకువచ్చిందని, మాల, మాదిగ సహా 59 కులాలు, ఉపకులాలను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో షెడ్యూల్డ్ కులాలుగా గుర్తించారన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనే ఎస్సీ వర్గీకరణ వివాదం మొదలైందని అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో షెడ్యూల్డ్ కులాల్లో సంఖ్య పరంగా మాల, మాదిగలు ఎక్కువగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో మంద విజయ్ కుమార్, తెలుగు అధికార ప్రతినిధి, ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ రాష్ట్ర కార్యదర్శి కె.జయరాముడు, ఎమ్మార్పీఎస్ నంద్యాల జిల్లా అధ్యక్షులు శివన్నారాయణ, ఎంఎస్పీ కొలిమిగుండ్ల మండల అధ్యక్షులు గోపాల్‌గారి దస్తగిరి, ఎమ్మార్పీఎస్ కొలిమిగుండ్ల మండల అధ్యక్షులు నాగాంజనేయ, మందా వెంకటేశ్వర్లు, గోపాల్‌గారి బాషా పాల్గొన్నారు.

# ఘనంగా సర్వేపల్లి రాధాకృష్ణన్ వర్ధంతి వేడుకలు

**చాగలమర్రి, ఏప్రిల్ 17, ప్రభాతవార్త**




చాగలమర్రి పట్టణంలోని జిల్లాపరిషత్ బాలుర ఉన్నతపాఠశాలలో భారత మాజీ రాష్ట్రపతి, భారతరత్న సర్వేపల్లిరాధాకృష్ణన్ వర్ధంతి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రదానో పాధ్యాయులు ఐడికెశాస్త్రి సర్వేపల్లి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యను అభివృద్ధి చేయడంలో సర్వేపల్లి సేవలు ఎనలేనివని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణకు క్యాబినెట్ అమోదం పట్ల హార్షం



**ఆలూరు, ఏప్రిల్ 17, ప్రభాతవార్త:**
మాదిగల 30 ఏళ్ళ సుధీర్ఘ పోరాటాన్ని కూటమి ప్రభుత్వం గుర్తించి ఎస్సీ వర్గీకరణకు మార్గం సుగుమనం చేసిందని టిడిపి ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యాక్షుడు చెన్నంగి నరసప్ప, ప్రధాన కార్యదర్శి కొమ్ము రామాంజనేయులు తెలిపారు. గురువారం స్థానిక టిడిపి కార్యాలయంలో బూత్ కన్వీనర్ మసాల జగ్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతు ఎస్సీ వర్గీకరణకు రాష్ట్ర క్యాబినెట్ అమోదం తెలుపడం హార్షణీయమ్నారు. వర్గీకరణ వల్ల డిఎస్సీ ఉపాధ్యాయ నియామకాల్లో సైతం మాదిగకులాలకు న్యాయం జరుగుతుందన్నారు. వర్గీకరణ క్రింద గ్రూపు 1లో 12 ఉపకులాలకు 1శాతం, గ్రూపు2లో 18 ఉపకులాలకు 6.5శాతం, గ్రూపు 3లో 29 ఉపకులాలకు 7.5శాతం, రిజర్వేషన్లు అమలయ్యేలా అమోదం తెలిపిందన్నారు. జనాబా లెక్కల ప్రకారం 49.6శాతం మాదిగ సామాజిక వర్గం జనాభా ఉండగా మాల సామాజిక వర్గం జనాభా 41.6శాతం మాత్రమే ఉందన్నారు. అన్ని రంగాలలో మాదిగలు నష్టపోకుండా ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణకు అమోదం తెలిపిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ముందు నుంచే వర్గీకరణ పట్ల చిత్తశుద్ధితో ఉన్నారన్నారు. కేంద్రంలో ప్రధాన మంత్రి నరేంద్రమోడీ కూడా వర్గీకరణ న్యాయమైన కోరిగా గుర్తించారని, మాదిగలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ఋణపడి ఉంటారన్నారు. ఈ సమావేశంలో ఐ టిడిపి బి.రాజు, నాయకులు మసాల జగన్, ఉలిగన్న, పెయింట్ గోవింద్, బాలరజు, నలమల రామాంజీ, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులకు తోడ్పాటు అందిస్తాం

- మాజీ ఎంపిపి యల్.ఇ.జ్ఞానేశ్వర్‌గౌడ్

**వెల్దుర్తి, ఏప్రిల్17, ప్రభాతవార్త :**



ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులకు తమ తోడ్పాటును అందిస్తామని మాజీ ఎంపిపి, సీనియర్ తెదేపా నాయకులు యల్.ఇ.జ్ఞానేశ్వర్‌గౌడ్ అన్నారు. స్థానిక ఆర్‌బికె1లో గురువారం కర్నూలు జిల్లాలోని స్థానిక రైతుల నుండి , మార్కెట్‌యార్డు ద్వార మొత్తం 36 రకాల పంటల విత్తనాలను సేకరించి ఒక్కొక్క కిట్టులో 13 కేజీల ప్రకారం సిద్ధం చేసి రైతులకు పంపిణీ చేయడం జరిగింది. మాజీ ఎంపిపి యల్.ఇ.జ్ఞానేశ్వర్‌గౌడ్ చేతుల మీదుగా జిల్లా ప్రోగ్రాం మేనేజర్ చంద్రశేఖర్, వెలుగు ఏపిఎం అనురాధలు రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యల్.ఇ.జ్ఞానేశ్వర్‌గౌడ్ మాట్లాడుతూ తెదేపా ప్రభుత్వం రైతుల ప్రభుత్వమని రైతుల శ్రేయస్సుకై చాలా సంక్షేమపథకాలు తీసుకువచ్చిందన్నారు. రైతుల సమస్యలు ఏమైనా ఉంటే తమకు తెలపాలని తాము పత్తికొండ ఎమ్మెల్యే కెఇ శ్యాంబాబు సహాకారంతో పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి యల్.ఇ.జ్ఞానేశ్వర్‌గౌడ్‌తో జిల్లా ప్రోగ్రాం మేనేజర్ చంద్రశేఖర్, వెలుగు ఏపిఎం అనురాధ, ఏఇఓ విలసిత, ఆర్‌బికె సిబ్బంది ప్రమీలారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన బహిరంగ వేలం పాటలు

- కొర్రపోలూరు రామలింగేశ్వర, ఆంజనేయ, లింగమయ్య, చెన్నకేశవస్వామి దేవస్థానాల భూములకు బహిరంగ వేలం
- వేలం పాటల ద్వారా రూ.11.48 లక్షలు ఆదాయం



**గడివేముల, ఏప్రిల్17, ప్రభాతవార్త;** మండలంలోని కొర్రపోలూరు గ్రామంలో వెలిసిన శ్రీ రామలింగేశ్వర, ఆంజనేయ, లింగమయ్య, చెన్నకేశవ దేవస్థానాల భూములకు సంబంధించి బహిరంగ వేలం పాటను బుధవారం కార్యనిర్వహణాధికారి రామలింగారెడ్డి, పర్యవేక్షణాధికారి గోపీ ఆధ్వర్యంలో నిర్వహించారు. 2025-26 సంవత్సరానికి గానూ నిర్వహించిన ఈ వేలం పాటల్లో దేవస్థానానికి రూ.11.48 లక్షలు వచ్చిందని కార్యనిర్వహణ అధికారి రామలింగారెడ్డి తెలిపారు. గత సంవత్సరం కంటే ఈ యేడాది రూ.3.42 లక్షలు ఆదాయం వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన సిబ్బంది రామసుబ్బయ్య, పాటదారులు పాల్గొన్నారు.

# ప్లేకార్డ్స్ తో సమస్యలు పరిష్కారించాలని ధర్నా




**నందికొట్కూరు, ఏప్రిల్ 17, ప్రభాతవార్త:**
తమ న్యాయ సమ్మతమైన డిమాండ్లను వెంటనే పరిష్కారించాలని ఆర్టీసి ఉద్యోగులు ప్లేకార్డ్స్ చేతపట్టి ధర్నా చేసి నినాధాలు చేశారు. గురువారం ఆర్టీసీ డిపో గేటు వద్ద ఎన్ఎంయుఏ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రధాన డిమాండ్లు ఆన్‌కాల్ డ్రైవర్ల వేతనాలు పెంచాలి, గ్యారేజి ఉద్యోగుల అపరిష్కృత సమస్యలు పరిష్కారించాలి, నైట్‌ఔట్ అలవెన్స్‌ను రూ. 400లకు పెంచాలి, గత నాలుగు సంవత్సరాలుగా నిలిచి పోయిన ప్రమోషన్లను ఇవ్వాలి, అక్రమ సస్పెన్స్‌లను ఆపాలి వంటి డిమాండ్లను పరిష్కారించాలని వారు ఎన్ఎంయుఏ నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎంయూఏ నాయకులు పి.సుధాకర్, వై.డి.ఆర్.స్వామి, జనార్ధన్, కార్మికులు పాల్గొన్నారు.

# వాట్సాఫ్ ద్వారా సేవలను సద్వినియోగం చేసుకోండి



**చాగలమర్రి, ఏప్రిల్ 17, ప్రభాతవార్త**
కూటమిప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వాట్సాప్ మనమిత్ర సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఇఓపిఆర్‌డి తెహరాహుసేన్ పిలుపునిచ్చారు. చాగలమర్రి మండల పరిషత్ కార్యాలయంలో మనమిత్ర గోడ పత్రికలను గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం మనమిత్ర ద్వారా వాట్సాప్‌లో సుమారు 250 వివిధరకాల సేవలు ఈనెల 15నుంచి అందుబాటులోనికి వచ్చాయన్నారు. కుల, ఆదాయ, రెవెన్యూ, తదితర సేవలను వాట్సాప్‌నెంబరు 9552300009 డౌన్‌లోడు చేసుకుని మెసేజ్ పంపి పొందవచ్చునన్నారు. మనమిత్ర వాట్సాప్ ద్వారా కార్యాలయాల చుట్టూ తిరగకుండ త్వరితగతిన పొందవచ్చునన్నారు. సచివాలయ సిబ్బంది ఆయా సచివాలయాల పరిధిలోని ఇంటింటికి వెళ్లి మన మిత్రపై అవగాహన కల్పిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో పిఆర్ ఎఇ కొండారెడ్డి, పంచాయతీ కార్యదర్శులు వెంకటేశ్వర్లు, సబియా, ఆదినారాయణ, నాగార్జున, సుజాత, మనోజ్, ఎంసిఓ రాజ్‌కుమార్, డిఏ మధు, పంచాయతీ సిబ్బంది షేక్షా, తదితరులు పాల్గొన్నారు.

**ATMAKUR MUNICIPALITY**

**Expression of Interest (EOI)**

**Roc.No: 02/ATKR/ENGG/AE/E1/2025-26** **Date: 19/04/2025**

Sealed expression of interest is invited from the experienced firms/organizations / academic institutions for 3d party quality control assurance for development works i.e., Roads, Drains, Water Supply & Sanitary Works, Electrical Works etc.., for a Period of one year in Atmakur Municipality.

Cost of Tender schedule: Rs.5000/- in shape of DD in favor of Commissioner, Atmakur Municipality and Rs.625/- in favor of Commercial Tax Officer, Kurnool.

Last date for submission of tender schedule:26.04.2025 i,e., 7th day by 5.00 PM

Other details can be had from the Engineering section of Atmakur Municipality. The Commissioner, Atmakur Municipality reserves all rights to cancel, reject or postpone or fix up special conditions for all applications with our assigning any reasons or these of.

Email Id for clarifications/Communication: mc.atmakurknl@cdma.ap.gov.in
Contact No's: 9908045558

Sd/-(L.Ramesh Babu)
Commissioner,
Atmakur Municipality

# శ్రీశైలం నియోజకవర్గంలో.. రూ.20కోట్ల నిధులతో అభివృద్ధి

**: శ్రీశైలం, మహనంది, టెంపుల్ కారిడార్ టూరిజం ఏర్పాటు**
**: తెలుగుగంగా, కేసి కేనాల్, సిద్ధాపురం పథకాలతో రబికి సాగునీరు**
**: నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశంలో ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి**



**ఆత్మకూరు, ఏప్రిల్17, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ పునాదికి కార్యకర్తలే కీలకంగా ఉంటూ గ్రామ స్థాయిలో పార్టీ బలోపేతానికి పనిచేసిన ప్రతి కార్యకర్తకు సీనియర్ నాయకులకు పనితీరు ఆదారంగా పార్టీ పదవులు, నామినేటేడ్ పదవులో అవకాశం కల్పించే విదంగా చొరవ తీసుకుంటామని శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి తెలిపారు. గురువారం పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశంలో ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి వెన్నంటిగా నిలిచిన ప్రతి కార్యకర్తకు అండగా ఉంటూ ఆ కుటుంబాని ఆదుకునే విదంగా టిడిపి పార్టీ ముందుంటుందని వివరించారు. రాష్ట్రంలో ఎన్డిఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక శ్రీశైలం నియోజకవర్గం అభివృద్ధి కోసం పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా రూ.20కోట్ల నిధులతో సీసీరోడ్లు నిర్మించి గ్రామీణ ప్రాంత ప్రజలకు మౌళిక సదుపాయాలు కలి ్పంచిన చరిత్ర రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు దక్కిందని వివరించారు. నియోజకవర్గంలో ఎన్డిఏ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమం, అభివృద్ధి పనులను ప్రజలోకి విస్తృతంగా తీసుకునే విదంగా కార్యకర్తలు, నాయకులు కష్టపడి పనిచేయాలన్నారు. తెలుగుదేశం పార్టీలో మహిళల ప్రాధాన్యత ఇచ్చే విదంగా పార్టీ ప్రత్యేక కృషి చేస్తుందన్నారు. మహిళ సంఘాలను బలోపేతం చేస్తూ పొదుపు మహిళలకు రుణా అవకాశాలు ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలతో మహిళల అభ్యున్నతికి పాటుపడుతున్నామన్నారు. గత వైసిపి పాలనలో నియోజకవర్గంలో మాజీ ఎంఎల్ఏ శిల్పా చక్రపాణిరెడ్డి అంతులేని అవినీతి చేశారని విమర్శించారు. వైసిపి ప్రభుత్వంలో శ్రీశైలం నియోజకవర్గంలో మాజీ ఎంఎల్ఏ శిల్పా చక్రపాణిరెడ్డి పాపాల చిట్టా తీసి శ్రీకృష్ణజన్మస్థానం తప్పదని హెచ్చరించారు. శ్రీశైలం, మహనంది టెంపుల్ కారిడార్ ఏర్పాటు చేసి ఈ ప్రాంతాని టూరిజం ద్వారా స్థానిక యువతకు ఉదో ్యగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని చెప్పారు. నియోజకవర్గంలో రైతన్నలకు ఖరిఫ్, రబిసాగు పంటలకు రెండుకారులు సాగునీరు అందించేందుకు తెలుగుగంగా, కేసి కేనాల్, ఎత్తిపోతాల పథకాలతో రబిలో సాగునీరు అందించే విదంగా రైతుల శ్రేయోస్సు కోసం పాటుపడుతున్నామన్నారు. ఇంటింటికి త్రాగునీరు, గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాల వరకు సిమెంట్ రోడ్లు, అర్హులైన వారికి ఇంటి స్థలం, పక్కా గృహాలు మంజూరు చేస్తూ, ఎన్టిఆర్ భరోసా పెన్షన్లు, పలు సంక్షేమ పథకాలను ప్రజలకు అందించి నియోజకవర్గ అభివృద్ధిని రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానంలో నిలిచే విదంగా ప్రజా శ్రేయోస్సు కోసం తమ జీవితం అంకితం చేస్తానని ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి బూత్ కన్వీనర్లు, క్లస్టర్ ఇంచార్జ్, కార్యకర్తలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం నియోజకవర్గం యువ నాయకులు యుగంధర్‌రెడ్డి, రాష్ట్ర కేసికేనాల్ చైర్మన్ బన్నూరు రామలింగారెడ్డి, టిడిపి ప్రముఖ న్యాయవాది ఆత్మకూరు మాజీ సర్పంచ్ కంచర్ల గోవిందరెడ్డి, పట్టణ అధ్యక్షులు వేణుగోపాల్, మండల అధ్యక్షులు శివప్రసాద్‌రెడ్డి, పట్టణ ప్రధానకార్యదర్శి అబ్దులాపురం బాష, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ తిరుపమయ్య, విఆర్ఎస్పీ ప్రాజెక్టు చైర్మన్ మల్లికార్జునరెడ్డి, టిడిపి యువ నాయకులు మహనంది రాజేంద్రారెడ్డి, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు షాకీర్‌హుసేన్, శాలిపైల్వాన్, నూర్‌బేగ్, వివిద మండలాలకు చెందిన క్లస్టర్ ఇంచార్జీలు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గోన్నారు.



# మహాకుంబాభిషేక వజ్రోత్సవ వేడుకలకు ఆహ్వానం

**- టంగుటూరు శీనయ్యకు ఆహ్వానపత్రికలు అందజేసిన ఆర్యవైశ్య ప్రముఖులు**
**- వజ్రోత్సవ వేడుకలను ఆర్యవైశ్యులందరూ ఐకమత్యంతో విజయవంతం చేయాలి**
**- టంగుటూరు శీనయ్య**



**బనగానపల్లెరూరల్, ఏప్రిల్17, ప్రభాతవార్త:** మే 4వ తేది నుండి 8వ తేది వరకు బనగానపల్లె నియోజకవర్గ పరిధిలోని కోవెలకుంట్ల పట్టణంలో గల శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరిదేవి ఆలయం నందు మహాకుంబాభిషేక వజ్రోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు. ఈ వేడుకలకు హాజరుకావాలని పట్టణంలోని స్థానిక ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో గల టంగుటూరి శీనయ్య కార్యాలయం నందు ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ నంద్యాల జిల్లా అధ్యక్షులు, టీడీపీ నంద్యాల పార్లమెంట్ వాణిజ్య విభాగం అధ్యక్షులు టంగుటూరు శీనయ్యకు కోవెలకుంట్ల ఆర్యవైశ్య సంఘం ప్రముఖులు గురువారం ఆహ్వానపత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా టంగుటూరు శీనయ్య మాట్లాడుతూ ఆర్యవైశ్యులందరూ ఐకమత్యంగా ఉండి అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలన్నారు. శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరిదేవి మహాకుంబాభిషేక వజ్రోత్సవ వేడుకల్లో ఆర ్యవైశ్యులందరూ కలిసి విజయవంతం చేయాలని శీనయ్య పిలుపునిచ్చారు. అనంతరం కోవెలకుంట్ల ఆర్యవైశ్యుల ప్రముఖులను శీనయ్య దుశ్శాలువలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కోవెలకుంట్ల మండి మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు ఇస్కాల ప్రసాద్, జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు పెండేకంటి నాగరాజు, గౌరవ సలహా అధ్యక్షులు కాల్వ శివనాగయ్య, పెండేకంటి సన్నీ తదితరులు పాల్గొన్నారు.

---

# ముగిసిన దేవాలయాల మాన్యం వేలం పాటలు..



**మిడుతూరు ఏప్రిల్ 17 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన మిడుతూరులో వెలసిన శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి 117 ఎకరాల మన్యం, పరమేశ్వర దేవాలయం సంబంధించిన 51 ఎకరాల మాన్యం వేలంపాటలను గురువారం శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయం ఆవరణలో ఈవో వెంకటరమణ నిర్వహించారు. ఈ ఏడాది శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి కి చెందిన మాన్యం వేలంపాటల వల్ల 11 లక్షల 12 వేల రూపాయలు రాగా, గతంలో 90 లక్షల 5000 రూపాయలు వచ్చింది. ఇప్పుడు గతంలో కంటే లక్ష 47 వేల రూపాయల ఆదాయం సమకూరుంది. అదేవిధంగా పరమేశ్వర దేవాలయానికి సంబంధించిన 51 ఎకరాల మాన్యానికి మూడు లక్షల 37 వేల రూపాయలు రాగా గతంలో రెండు లక్షల 71 వేల రూపాయలు వచ్చింది. అంటే గతంలో కంటే ఇప్పుడు 66 వేల రూపాయలు ఆదాయం సమకూరింది. మొత్తానికి రెండు దేవాలయాలకు కలిపి 14 లక్షల ముప్పై నాలుగు వేల రూపాయల డబ్బులు కౌలు రూపంలో జమ అయ్యింది. రైతుల కోరిక మేరకు రెండు సంవత్సరములకు ఒకసారి మాన్యం వేలం పాటలు నిర్వహించేందుకు ఈవో అనుమతి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, రైతులు, ఎండోమెంట్ అధికారులు, పోలీసులు పాల్గొన్నారు.

# మున్సిపల్ సిబ్బంది నిర్లక్ష్యంతో మృతిచెందిన

**: ఆయాన్ కుటుంబసభ్యులను పరామర్శించిన ఎస్‌డిపిఐ నాయకులు**



**నంద్యాల, ఏప్రిల్ 17, ప్రభాతవార్త ప్రతినిధి** నంద్యాల మున్సిపల్ సిబ్బంది నిర్లక్ష్యంతో మృతిచెందిన ఆయాన్ కుటుంబసభ్యులను గురువారం నంద్యాల అసెంబ్లీ ఎస్‌డిపిఐ నాయకులు పరామర్శించారు. నిర్లక్ష్యం వహించి నీటిగుంతను పూడ్చకుండ ఆయాన్ మరణానికి కారణమైన మున్సిపల్ కమీషనర్, మున్సిపల్ సిబ్బంది, కాంట్రాక్టరుపై చర్యలు తీసుకోవాలని ఎస్‌డిపిఐ నాయకులు డిమాండు చేస్తున్నారు. మున్సిపల్ అధికారుల, కాంట్రాక్టరు నిర్లక్ష్యం వల్ల ఏడు సంవతరాల బాలుడు ఆయాన్ మృతిచెందితే పరామర్శించడానికి నమున్సిపల్ కమీషనర్, ప్రజాప్రతినిధులకు తీరిక దొరకలేదా అని వారు ప్రశ్నించారు.

# ఎమ్మెల్యేను కలిసిన రామచంద్ర మిషన్ కోఆర్డీనేటర్

**నందికొట్కూరు, ఏప్రిల్ 17, ప్రభాతవార్త:** పట్టణంలోని శ్రీరామ చంద్ర మిషన్ సెంటర్ కో-ఆర్టినేటర్ ఆర్.సుధాకర్‌రెడ్డి ఎమ్మెల్యే గిత్తా జయసూర్యను మర్యాద పూర్వకంగా కలిసి శాలువకప్పి పూలమాలలతో సత్కారించారు, రామచంద్ర మిషన్ గురించి ఎమ్మెల్యేకు వివరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్‌యార్డ్ చైర్మన్ వీరం ప్రసాద్‌రెడ్డి, అబ్యాసకులు వేణుగోపాల్, వెంకటరమణ, పాములపాడు క్లస్టర్ ఇన్‌చార్జ్ హారినాథ్‌రెడ్డి, కొత్తపల్లి క్లస్టర్ ఇంచార్జ్ లింగస్వామిగౌడ్, రవికాంత్, మాంధ్ర పురుషోత్తంరెడ్డి, పగడం శేఏఖర్, రవి తదితరులు పాల్గొన్నారు,



# పెయిన్‌కిల్లర్, డయాబెటిస్ సహా 35రకాల మెడిసిన్‌పై నిషేధం

**- రాష్ట్రాలకు కేంద్రం ఆదేశాలు**

**నంద్యాల, ఏప్రిల్ 17, ప్రభాతవార్త ప్రతినిధి** దేశంలోని 35రకాల మెడిసిన్ ఉత్పత్తి నిలిప వేయడంతో పాటు వాటి విక్రయాలుసైతం జరుపకూడదని కేంద్రం నిర్ణయం తీసుకుంది. పెయిన్‌కిల్లర్, డయాబెటిస్ లాంటి అనారోగ్య సమస్యలకు వినియోగించే అనుమతిలేని సుమారు 35రకాల మెడిసిన్‌పై నిషేధిస్తూ అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాగలను సెంట్రల్ డ్రగ్స్ స్టాండర్డ్ కంట్రోల్ ఆర్గనైజేషన్(సిడిఎస్‌సిఒ)ఆదేశించింది. ఆ సంస్థ సూచనమేరకు అనుమతిలేని మెడిసిన్ రకాలపై నిషేధం విధిస్తూ డిసిజిఐ లేఖ ద్వారా హెచ్చరించింది. అందులో పెయిన్‌కిల్లర్స్, యాంటిబయాటిక్స్, డయాబెటిస్, హైపర్‌టెన్షన్, డ్రగ్స్, గర్భధారణ



మెడిసిన్, న్యూట్రిషన్ సప్లిమెంట్స్ లాంటివి 35రకాల మెడిసిన్లలో ఉన్నాయని సంస్థ తెలపిందని సమాచారం. ఆ మెడిసిన్ ఉత్పత్తి తక్షణమే నిలిపివేయడంతో పాటు వాటి విక్రయాలు సైతం జరుపరాదని అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు ఆదేశాలు జారీ అయ్యాయి.

# విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిసలు కావొద్దు....


**- చదువుకుని ప్రయోజకులు కావాలి : ఎస్ఐ సి.సి.నాగార్జునరెడ్డి**



**గడివేముల, ఏప్రిల్17, ప్రభాతవార్త;** విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిసలు కావొద్దని, బాగా చదువుకుని ప్రయోజకులు కావాలని గడివేముల ఎస్ఐ సి.సి.నాగార్జునరెడ్డి అన్నారు. ఈ మేరకు గురువారం నంద్యాల జిల్లా ఎస్పీ అదిరాజ్‌సింగ్‌రాణా ఆదేశాల మేరకు గడివేములలోని ఏపీ మోడల్ స్కూల్‌లో విద్యార్థులకు అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. మహిళలు మరియు పిల్లలపై జరిగే నేరాలు, బాల్యవివాహాలు, రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమాలు, ట్రాఫిక్ ఉల్లంఘనదారులపై కొత్త జరిమానాలు, మాదకద్రవ్యాలు వినియోగించినా, రవాణా చేసినా వాటి వల్ల కలిగే దుష్ప్రభావాలు, సైబర్ నేరాలు, సెల్‌ఫోన్‌లలో తెలియని వ్యక్తుల నుంచి వచ్చే అవాంఛిత సందేశాలు, ర్యాగింగ్ వల్ల జరిగే నష్టాలు, కొత్త క్రిమినల్ చట్టాలు, గ్రామాల్లో శాంతిభద్రతల సమస్యలు, బాల్యవివాహాలు తదితర మొదలైన వాటిపై అవగాహన కల్పించారు. విద్యార్థులు మంచి నడవడికను, క్రమశిక్షణతో మెలగాలన్నారు. బాగా చదువుకుని తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచిపేరు తేవాలన్నారు. సమాజంలో జరుగుతున్న అంశాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. దేశ భవిష్యత్ యువత చేతుల్లోనే ఉందన్నారు. అనంతరం ఇంటర్మీడియెట్ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారిని అభినందించారు. భవిష్యత్‌లో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# మాజీ ఎంఎల్ఏ లోక్‌నాథ్‌కు ఘననివాళి

**-స్వగ్రామంలో ముగిసిన అంత్యక్రియలు**
**-నివాళులర్పించిన ఆలూరు ఎంఎల్ఏ విరూపాక్షి**



**ఆలూరు రూరల్, ఏప్రిల్ 17, ప్రభాతవార్త** ఆలూరు మాజీ ఎంఎల్ఏ లోక్‌నాథ్ రాజకీయాలకు ఆదర్శప్రాయుడని ఆలూరు ఎంఎల్ఏ విరుపాక్షి, ఆలూరు టిడిపి ఇంచార్జి వీరభద్రగౌడ్, కాంగ్రెస్‌పార్టీ ఇంచార్జి చిప్పగిరిలక్ష్మీనారాయణలు అన్నారు. గురువారం ఆలూరు మండలం మొలగవల్లి గ్రామంలో ఆయన పార్థివదేహానికి వారు నివాళులర్పించారు. నిస్వార్థ రాజకీయాలు చేస్తూ మచ్చలేనినాయకుడిగా గుర్తింపు తెచ్చుకున్న ఆయన మృతి బాధాకరమన్నారు. అంత్యక్రియల్లో మాజీ ఎంఎల్ఏ లక్ష్మీకాంత్‌రెడ్డి కుమారుడు హేమచంద్రారెడ్డి, సర ్పంచ్ మోహన్‌రాజ్, టిడిపి, సిపిఐ, వైకాపా నాయకులు రామ్‌నాథ్, యాదవ్, అశోక్, రంగస్వామి, మెకామల్లయ్య, సుబ్బారెడ్డి, సీనప్ప, బూషేష్, ఆలూరు గుండన్న, చిన్నఈరన్న, భాస్కర్‌వీరేష్‌లు పాల్గొన్నారు.

# టిటిడి గోశాల అభివృద్ధి చూడలేక భూమన కరుణాకర్‌రెడ్డి అసత్య ప్రచారం



**కర్నూలు హాస్పిటల్, ఏప్రిల్ 17, ప్రభాతవార్తః** కూటమి ప్రభుత్వ పాలనలో టిటిడి గోశాల ఎంతో అభివృద్ధి చెందుతుంటే వైకాపా ప్రభుత్వం అసత్యాలు ప్రచారం చేస్తుందని నాయిబ్రహ్మణ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ విజయ్ కుమార్ ఆరోపించారు. గురువారం ఆయన మాట్లాడుతూ టిటిడి గోశాలలో 100 గోవులు మృతిచెందాయని వైసీపీ నాయకులు భూమన కరుణాకర్‌రెడ్డి అసత్య ఆరోపణలు చేసి టిటిడి పవిత్రను మళ్లి దెబ్బతీయాలనే ఉద్దేశ్యంతో ప్రయత్నం చేయడం శ్రీవారి భక్తులను అవమానించడమే అవుతుందన్నారు. వైకాపా ఐదు సంవత ్సరాల పాలనలో తిరుమల పవిత్రను మంటగలిపారాని శ్రీవారి భక్తులు వైకాపా ప్రభుత్వ పాలనను అసహించుకున్నారన్నారు. శ్రీవారిని అడ్డుపెట్టుకొని టిటిడిని అడ్డగోలుగా దోచుకొని శ్రీవారి సంపదను గొల్లగొట్టి రోజుకు వందలాది టిక్కెట్లు అమ్ముకొని ఎర్రచందనం కూడ స్మగ్లింగ్ చేసిన భూమన కరుణాకర్‌రెడ్డి నేడు హిందూ ధర్మం సనాతన ధర్మం గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. టిటిడి గోవుల మరణాలపై భూమన కరుణాకర్‌రెడ్డి అసత్యప్రచారం, మతవిద్వేశాలు రెచ్చగొట్టేందుకు కుట్రలా ఉందన్నారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటి చర్యలు మంచివి కాదని విజయ్‌కుమార్ అన్నారు.

# మైపర్ యాజమాన్యాన్ని అభినందించిన జిల్లా ఎస్పీ



**కర్నూలు విద్య, ఏప్రిల్ 17, ప్రభాతవార్తః** కర్నూలు నగరంలోని ఏ క్యాంపు నందు గల మైపర్ ఫార్మసీ కళాశాల యాజమాన్యం ట్రాఫిక్ అవేర్నెస్ కోసం 10 బారె ్కట్స్ పోలీసు వారికి అందజేయడం జరిగింది. ఈసందర ్భంగా కర్నూలు జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మైపర్ యాజమాన్యానికి అభినందనలు తెలుపుతూ సామాజిక బాధ్యతగా సామాజిక కార్యక్రమంలో పాల్గొన్నందుకు యాజమాన్యాన్ని అభినందించారు. ఈసందర ్భంగా డైరెక్టర్ ఆదిమూలపు సతీష్ హార్షం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.కే మహాలక్ష్మి, డాక్టర్ కాసర్ల సురేష్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అయూబ్‌ను పరామర్శించిన మంత్రి ఎన్ఎండి.ఫరూక్

**నంద్యాల, ఏప్రిల్ 17, ప్రభాతవార్త ప్రతినిధి** నంద్యాల మండలంలోని అయ్యలూరు గ్రామ మైనార్టీ నాయకులు డిఎండి.అయూబ్ అనారోగ్యానికి గురయ్యారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర న్యాయ, మైనార్టీసంక్షేమశాఖమంత్రి ఎన్ఎండి.ఫరూక్ గురువారం ఆయన ఇంటికి చేరుకుని పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామనాయకులు ఇంజాత్రిలింగేశ్వరరెడ్డి పాల్గొన్నారు.



# లారీ, ట్రాక్టర్ డీ.. వ్యక్తి మృతి



**ప్యాపిలి ఏప్రిల్ 17ప్రభాతవార్త:** మండలంలోని పోతుదొడ్డి గ్రామ సమీపంలో గురువారం లారీ, ట్రాక్టర్ డీకొన్న ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందినట్లు ఎస్సై మధుసూదన్ తెలిపారు. బనగానపల్లె మండలంలోని సాదు కొట్టాల గ్రామం నుండి ట్రాక్టరులో గడ్డి తీసుకొని గుత్తివైపు వెళ్ళు తుండగా పోతుదొడ్డి గ్రామ సమీపంలో హైవేపై వెనక నుంచి వస్తున్న లారీ ఢీ కొన్నట్లు పేర్కొన్నారు. ఈ ప్రమాదంలో ట్రాక్టర్ డ్రైవర్ నాగేంద్ర (23) ప్రమాద స్థలంలోనే మృతి చెందారని వివరించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మధుసూదన్ తెలిపారు...

# కుష్టు వ్యాధి తో బాధపడుతు జీవితంపై విరక్తి చెంది

**- పురుగుల మందు తాగి ఆత్మహత్య**



**గోనెగండ్ల, ఏప్రిల్, 17, ప్రభాతవార్త** కుష్టు వ్యాధితో బాధపడుతూ, సుగర్‌వ్యాధి, దీనికి తోడు కాళ్ల నొప్పులతో బాధపడుతూ జీవితంపై విరక్తి చెంది గంజహళ్లి గ్రామానికి చెందిన బోయ కండ్ల వెంకటేష్(70) అనే వ్యక్తి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు సీఐ విజయభాస్కర్ తెలిపారు. పోలీసులు, మృతుని బంధువులు అందించిన సమాచారం మేరకు గంజహళ్లి గ్రామానికి చెందిన బోయ కండ్ల వెంకటేష్‌కు భార్యలక్ష్మి, ముగ్గురు కుమారుడు, ఇద్దరు కుమార్తులు ఉన్నారు. వ్యవసాయం చేసుకుంటు జీవనం సాగించేవారు. అయితే బోయ కండ్ల వెంకటేష్‌కు ఆరేళ్ల క్రితం కుష్టు వ్యాధి సోకింది. పలు చోట్ల వైద్య చేయించినప్పటికి వ్యాధి నయం కాలేదు. దీనికి తోడు సుగర్ వ్యాధి రావడం కాళ్ల నొప్పులు తీవ్రం కావడం రెండు కాళ్ల బొటికెన వేళ్లకు గాయాలై చీము కాడంతో బాధ రోజురోజుకు తీవ్రమైంది. దీంతో మద్యంకు బానిసయ్యారు, వ్యాదులు నయం కావు ఇక అని జీవితంపై విరక్తి చెంది 15వ తేదిన రాత్రి ఇంట్లో అందరు నిద్రిస్తున్న సమయంలో పురుగుల మందు తాగాడు ,రాత్రి వాంతులు చేసుకుంటుండగా కటుంబ సభ్యులు గమనించి 16 వతేది తెల్లవారుజామున ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యసేవల కోసం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ గురువారం మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు. మృతుని భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# ఔషధ తనిఖీ కార్యాలయంలో స.హ.చట్టం బోర్డు కనుమరుగు




**నంద్యాల టెక్కె, 17 ఏప్రిల్, ప్రభాతవార్త:** పాలనలో పారదర్శకతకు బాటవేయాలి.. అధికారుల్లో జవాబు దారీతనం పెంపొందించాలి... అవినీతిని తరిమివేయాలి...ప్రజాధనం దుర్వినియోగం కాకుండా పరిరక్షించాలి అనే సంకల్పంతో అమలులోకి వచ్చిన ఏకైక చట్టం సమాచార హక్కు చట్టం (స.హ.చట్టం). అలాంటి ముఖ్యమైన చట్టానికి సంబంధించిన నోటీసు బోర్డులను ప్రభుత్వ కార్యాలయాల్లో తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినప్పటికి నంద్యాల జిల్లా ఔషధ నియంత్రణ అధికారి కార్యాలయంలో మాత్రం స.హ.చట్టం నోటీసు బోర్డు ఉంచకపోవడం చూస్తే ఎంత నిర్లక్ష్యం వహిస్తున్నారో, ఆ చట్టానికి ఎంత విలువను ఇస్తున్నారో అర్థమవుతుంది. ప్రభుత్వ కార్యాలయాల్లో స.హ.చట్టం బోర్డును ఏర్పాటు చేసి అందులో అధికారుల పేర్లు, హోదా, ఫోన్ నంబర్లు వేసి ఉంచాల్సి ఉండగా కొన్ని కార్యాలయాల్లో బోర్డులు ఏర్పాటు చేయకుండా ప్రభుత్వ ఉత్తర్వులు మేమేందుకు పాటించాలన్న లెక్కలేనితనంతో అధికారులు ఉంటున్నారు. కొసమెరుపు ఏమిటంటే స.హ.చట్టం బోర్డు గురించి ఔషధ తనిఖీ నియంత్రణ అధికారి కార్యాలయ సిబ్బందిని అడగగా కోతులు చించివేశాయని త్వరలో బోర్డును ఏర్పాటు చేస్తామంటూ సమాధానం చెప్పడం విశేషం.